




తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక








సంపుటి: 04 సంచిక: 192 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ 21 బుధవారం ఆగస్టు 2024 పేజీలు: 8 వెల: రూ. 6/-




# ఆపరేషన్.... కృష్ణార్జున ?



కంటిలో నలుసులా బావ, బామ్మర్ది...

ఆ ఇద్దరే కాంగ్రెస్ పార్టీ టార్గెట్

గడిచిన రెండు రోజులుగా వ్యతిరేకంగా నిరసనలు

ఏ చిన్న అవకాశం వదలొద్దంటూ కేడర్‌కు ఆదేశాలు

ఎవరూ...తగ్గుతారో...ఎవరు నెగ్గుతారో...

ప్రతి సందర్భంలోనూ అధికార పక్షాన్ని కార్నర్ చేస్తున్నారు బావబామ్మర్దులు. దీంతో ఈ ఇద్దరి కట్టడే ఇప్పుడు కాంగ్రెస్ టార్గెట్ గా పెట్టుకుంది. కేటీఆర్, హరీశ్‌రావును ఆపితే చాలు? కాంగ్రెస్ పార్టీకి ఎదురే ఉండదని భావిస్తున్నారు ఆ పార్టీ నేతలు. బీఆర్ఎస్‌లో మిగిలిన నేతలను పక్కనపెట్టి కేటీఆర్, హరీశ్‌రావును టార్గెట్ చేస్తూ ముందుకు వెళ్లడమే సర్కార్ వ్యూహంగా తెలుస్తోంది. వారిద్దరినీ టార్గెట్ చేయాలని కేడర్‌కు సందేశం పంపారట ప్రభుత్వ పెద్దలు. అందుకే రెండు రోజులుగా హరీశ్‌రావు, కేటీఆర్‌ను టార్గెట్ చేస్తూ నిరసనలు ఉధృత మయ్యాయంటున్నారు.

**హైదరాబాద్, ఆగస్టు 20** తెలంగాణ రాజకీయ కురుక్షేత్రంలో కృష్ణార్జునులు కేటీఆర్, హరీశ్‌రావు? ఈ ఇద్దరు బావా బామ్మార్దులు అధికార కాంగ్రెస్‌కు కంట్లో నలుసులా మారారు. ఆపరేషన్ కృష్ణార్జున?. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా తెరపైకి తెచ్చిన ఆపరేషన్ ఇది. ప్రభుత్వంపై మాటల దాడి చేస్తున్న విపక్ష నేతలు హరీశ్‌రావు, కేటీఆర్‌ను టార్గెట్ చేయడటమే ఈ ఆపరేషన్ ప్రధాన ఉద్దేశం. గత 8 నెలలుగా ప్రభుత్వంపై అవిశ్రాంత పోరాటం చేస్తున్న ఈ ఇద్దరు బావా బామ్మార్దులు?. సీఎం రేవంత్‌రెడ్డికి చికాకుగా తయారయ్యారంటున్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కొద్దిరోజులుగా సైలెంట్ అయిపోయినప్పటికీ.. తమ బాస్‌ను మించి ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ.. ప్రతి సందర్భంలోనూ అధికార పక్షాన్ని కార్నర్ చేస్తున్నారు బావబామ్మర్దులు. దీంతో ఈ ఇద్దరి కట్టడే ఇప్పుడు కాంగ్రెస్ టార్గెట్ గా పెట్టుకుంది. కేటీఆర్, హరీశ్‌రావును ఆపితే చాలు? కాంగ్రెస్ పార్టీకి ఎదురే ఉండదని భావిస్తున్నారు ఆ పార్టీ నేతలు. బీఆర్ఎస్‌లో మిగిలిన నేతలను పక్కనపెట్టి కేటీఆర్,

మిగతా 2లో

తెలంగాణ తల్లి

## విగ్రహ ఏర్పాటుపై సమీక్ష

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో కలిసి

మరోసారి సీఎం రేవంత్ పరిశీలన



డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారు, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి స్థల పరిశీలన చేశారు.

2

## త్వరగా విధుల్లో చేరండి..

సమ్మెతో వైద్య సేవలపై ప్రభావం

జూనియర్, సీనియర్ డాక్టర్ల భద్రతపై సుప్రీంకోర్టు ఆందోళన

వైద్యుల భద్రతకై జాతీయ టాస్క్ ఫోర్స్..

2



స్థిరాస్తి వ్యాపారులకు

## ప్రభుత్వం అండ

నగరంలో మౌలిక సదుపాయాల కల్పనకు రూ.10 వేల కోట్లు కేటాయించాం

సమస్యలు ప్రభుత్వం దృష్టి తీసుకురావచ్చు

రియల్ ఎస్టేట్ రంగంలో మరో భూమ్ రాబోతుంది

మంత్రులు కోమటిరెడ్డి, ఉత్తమ్‌కుమార్ రెడ్డిలు

2



రాష్ట్ర వ్యవసాయశాఖ

## సలహాదారుగా పోచారం

కేబినెట్ హోదా కల్పించిన ప్రభుత్వం

డెయిరీ కోఆపరేటివ్ ఫెడరేషన్ చైర్మన్‌గా గుత్తా అమిత్ రెడ్డి

2



## తాగుతున్నారు....తిరుగుతున్నారు...

విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్

రెండోసారి పట్టుబడ్డ 3000 మంది

హైదరాబాద్ తర్వాత సైబరాబాద్

కేవలం జూలై నెలలో 2,483 కేసులు



**హైదరాబాద్, ఆగస్టు 20,** మూడు కమిషనరేట్‌ల పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు విస్తృతంగా కొనసాగుతున్నాయి. పోలీసులు కఠిన చర్యలు తీసుకున్నా కొంతమంది డ్రంక్ అండ్ డ్రైవ్ వాహనదారుల్లో మాత్రం ఎలాంటి మార్పు రావటం లేదు. ఏకంగా 3,000 మంది మద్యం సేవించి వాహనం నడుపుతూ రెండోసారి పోలీసులకు పట్టుబడ్డారు. గడిచిన రెండు సంవత్సరాల వ్యవధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ చేసిన వాహనదారుల గణాంకాలను ట్రాఫిక్ పోలీసులు వెల్లడించారు. సుమారు 3000 మంది రెండవసారి మద్యం తాగి వాహనం నడిపి పోలీసులకు పట్టుబడ్డారు. వీరిలో తరచుగా మద్యం సేవించి వాహనం నడుపుతున్న వారిని హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు పట్టుకున్నారు. 2023 జనవరి నుండి ఇప్పటివరకు 1587 మంది మద్యం సేవించి వాహనం నడిపిన వారిని పోలీసులు పట్టుకున్నారు. వీరంతా రెండవసారి మద్యం సేవించి ఏదేచ్ఛగా వాహనం నడుపుతూ పోలీసులు తనిఖీల్లో పట్టుబడినట్లు తెలిపారు. హైదరాబాద్ తర్వాత రెండో స్థానంలో సైబరాబాద్ ఉంది. సైబరాబాద్‌లో ఎక్కువగా పదేపదే మద్యం సేవించి వాహనం నడిపిన వారు 956 మందిగా చెబుతున్నారు. వీరంతా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలోనే పోలీసులకు పట్టుబడ్డారు. ట్రాఫిక్ పోలీసులు ప్రతి వీకెండ్‌లోనూ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేస్తున్నారు. వాహనదారులకు (బ్లడ్ ఆల్కహాల్ కౌంట్) పరీక్షలు నిర్వహిస్తున్నారు. వీరిలో కొంతమందికి

మిగతా 2లో

22న రాష్ట్రవ్యాప్తంగా

## ధర్నాలు

రైతు రుణమాఫీపై నిరసనలకు బీఆర్ఎస్ పిలుపు..

2

సీఎం రుణమాఫీ అయ్యిందంటే...మంత్రులు కాలేదంటున్నారు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



రుణమాఫీకి సంబంధించి ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ, 22వ తేదీన అన్ని మండల బీఆర్ఎస్ తరపున ధర్నా నిర్వహించనున్నట్లు కేటీఆర్ తెలిపారు.

### తాగుతున్నారు.... తిరుగుతున్నారు...

ఫైన్లతో సరి పెడితే.. మరికొంతమందిని కోర్టులకు హాజరుపరుస్తున్నారు. వారిపై విచారణ జరిపిన న్యాయస్థానాలు మద్యం సేవించి వాహనాలు నడుపుతూ ఎక్కువసార్లు పట్టుబడుతున్న వారికి జైలు శిక్షను విధిస్తున్నాయి. కేవలం జూలై నెలలోనే 2,483 మంది వాహనదారులను పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుకున్నారు. 15 రోజుల వ్యవధిలోనే హైదరాబాద్ సిటీ కమిషనరేట్ పరిధిలో ఇంతమంది పట్టుబడటం సరికొత్త రికార్డుగా చెబుతున్నారు పోలీసులు. పదేపదే తాగి వాహనం నడిపి పోలీసులకు పట్టుబడితే ఫైన్ తో పాటు వారి డ్రైవింగ్ లైసెన్స్ సైతం రద్దు చేస్తున్నారు పోలీసు అధికారులు

### తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుపై సమీక్ష

**హైదరాబాద్ ఆగస్టు 20:** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి  అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారు, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి  మరోసారి స్థల పరిశీలన చేశారు.సచివాలయ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుకు అనువైన స్థలంగా భావిస్తోన్ భవన ప్రధాన ద్వారం వద్ద సీఎం, డిప్యూటీ సీఎంలు స్వయంగా తిరిగి పరిశీలించారు. తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుపై అధికారులతో నిర్వహించిన సమీక్ష వివరాలను, సచివాలయ ఆవరణలో ఉన్న పరిస్థితులతో బేరీజువేసుకుంటూ సీఎం, డిప్యూటీ సీఎం సమాలోచనలు చేశారు.రాష్ట్ర అధికారిక కేంద్రమైన సచివాలయ భవనంలోనే తెలంగాణ తల్లి విగ్రహాన్ని సగర్వంగా, సగౌరవంగా ప్రతిష్ఠిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలోనే ప్రకటించారు. మంగళవారం రాజీవ్ గాంధీ గారి జయంతి వేడుకలో మాట్లాడుతూ, ఈఏడాది డిసెంబర్ 9న సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి  తేదీ కూడా ప్రకటించారు. డిజైన్లు, ప్రణాళికలు సిద్ధం చేయాల్సిందిగా అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. స్థల పరిశీలనలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి , ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ , ఎమ్మెల్యే మందుల సామేల్, సీనియర్ నేత కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి  తదితరులు ఉన్నారు.

### వ్యవసాయశాఖ సలహాదారుగా పోచారం

హైదరాబాద్: నిజామాబాద్ జిల్లా బాన్స్ వాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డిని రాష్ట్ర వ్యవసాయశాఖ సలహాదారుగా రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఆయనకు రాష్ట్ర సహాయ మంత్రి హోదా కల్పిస్తున్నట్లు మంగళవారం తెలిపింది. 2014లో తెలంగాణ ఏర్పాటైన తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టీఆర్ఎస్ తరపున ఎన్నికైన పోచారం శ్రీనివాసరెడ్డిని తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ తన క్యాబినెట్ లో వ్యవసాయ మంత్రిగా నియమించారు. 2018లో రెండోసారి బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత శాసనసభాపతిగా పోచారం శ్రీనివాసరెడ్డి నియమితులయ్యారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచి అధికారంలోకి రావడంతో పోచారం శ్రీనివాసరెడ్డి.. అన్ని రకాల అవకాశాలు కల్పించిన బీఆర్ఎస్ పార్టీని కాదని పదవుల కోసం హస్తం పార్టీలో చేరారు. తాజాగా ఆయనకు రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు పదవి దక్కింది.

తెలంగాణ డెయిరీ కార్పొరేషన్ చైర్మన్ గా గుత్తా

తెలంగాణ రాష్ట్ర డెయిరీ డెవలప్ మెంట్ కోఆపరేటివ్ ఫెడరేషన్ చైర్మన్‌గా గుత్తా అమిత్ రెడ్డి నియమితులయ్యారు. ఈ పదవీ బాధ్యతలు చేపట్టిన రోజు నుంచి ఈ పదవిలో ఆయన రెండేండ్ల పాటు ఉంటారు. ప్రస్తుతం శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తనయుడే గుత్తా అమిత్ రెడ్డి.

### ఆపరేషన్ కృష్ణార్జున?

హరీశ్‌రావును టార్గెట్ చేస్తూ ముందుకు వెళ్లడమే సర్కార్ వ్యూహంగా తెలుస్తోంది. వారిద్దరినీ టార్గెట్ చేయాలని కేడర్‌కు సందేశం పంపారట ప్రభుత్వ పెద్దలు. అందుకే రెండు రోజులుగా హరీశ్‌రావు, కేటీఆర్‌ను టార్గెట్ చేస్తూ నిరసనలు ఉధృత మయ్యాయంటున్నారు.అసెంబ్లీలోనూ బయటా ఒకరి తర్వాత ఒకరు గుక్క తిప్పకుండా విమర్శలు గుప్పిస్తుండటంతో ఆ ఇద్దరిని ఆపేదెలా? అని ఆలోచించిన ప్రభుత్వం పకడ్బందీ వ్యూహరచన చేసిందంటున్నారు. ఏ చిన్న అవకాశం లభించినా? హరీశ్‌రావు, కేటీఆర్‌ను వదలొద్దని కేడర్‌కు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందంటున్నారు.రుణమాఫీ అంశంపై హరీశ్‌రావు రాజీనామా చేయాలని కాంగ్రెస్ ఆందోళనలు చేయడం? ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంపై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు మహిళా కమిషన్ నోటీసులు జారీ చేయడం వెనుక ఆపరేషన్ కృష్ణార్జున వ్యూహమే ఉందంటున్నారు. 8 నెలల కాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయడానికి ప్రభుత్వం ఎంతలా కష్టపడినా, అందరికీ రుణమాఫీ జరగలేదని హరీశ్‌రావు నానాయాగీ చేస్తున్నారని మండిపడుతోంది కాంగ్రెస్. గతంలో ఆర్థిక మంత్రిగా పనిచేసిన హరీశ్‌రావు? రుణమాఫీ పూర్తిస్థాయిలో జరగలేదని ఆరోపిస్తున్నారు.గత ప్రభుత్వంలో తాము లక్ష మాఫీ చేస్తేనే 17 వేల కోట్లు వెచ్చిస్తే? ఇప్పుడు రెండు లక్షల మాఫీకి ఇంచుమించు అంతేమొత్తం కేటాయించడంపై అనుమానాలు లేవనెత్తుతున్నారు హరీశ్‌రావు. దీంతో హరీశ్ టార్గెట్ గా ఎదురుదాడి మొదలు పెట్టినట్లు తెలుస్తోంది. రుణమాఫీ జరిగితే తాను రాజీనామా చేస్తానని గతంలో హరీశ్‌రావు చేసిన సవాల్‌ను తాజాగా తెరపైకి తెచ్చి?. ఊరూరా ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నారు కాంగ్రెస్ కార్యకర్తలు. రుణమాఫీ జరిగినందున హరీశ్‌రావు రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నారు.ఇక తొలి నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య డైలాగ్ వార్ నడుస్తూనే ఉంది. తాజాగా కొందరు మహిళలు బస్సులో వెల్లుల్లి వేరడం సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టగా, మరోమారు రెండు పార్టీల మధ్య విమర్శలు, ప్రతి విమర్శలు చోటుచేసుకున్నాయి. ఈ సమయంలోనే ఉచిత బస్సుపై విమర్శలు చేసిన కేటీఆర్? మహిళలపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారని ఆక్షేపిస్తూ? సుమోటాగా నోటీసులు జారీ చేసింది మహిళా కమిషన్.దీంతో కేటీఆర్ కూడా తన వ్యాఖ్యలను ఉపసంహకుంటూ క్షమాపణ చెప్పేశారు. అయినా కేటీఆర్ దిష్టిబొమ్మలను దహనం చేయాలని ఊరూరా కాంగ్రెస్ కార్యకర్తలకు పిలుపునివ్వడం.. ఈ నెల 24న తన ముందు విచారణకు హాజరుకావాలని మహిళా కమిషన్ చైర్మన్ నేరెళ్ల శారద ఆదేశాలివ్వడం వెనుక కాంగ్రెస్ వ్యూహం ఉన్నట్లు టాక్ నడుస్తోంది. దీంతో ఒకే సమయంలో ఇటు హరీశ్, అటు కేటీఆర్‌ను కార్నర్ చేస్తూ రాజకీయాన్ని రక్తికట్టిస్తోంది కాంగ్రెస్.బీఆర్ఎస్ బాస్ కేసీఆర్ మంచి వాగ్దాటి ఉన్న నేత. సీఎం రేవంత్‌రెడ్డికి తగ్గట్టుగా కేసీఆర్ వాగ్బాణాలు సంధించగలరు. ఈ ఇద్దరి మధ్య మాటల యుద్ధం ఓ రేంజ్లో ఉంటుంది. ఐతే ఎన్నికల్లో ఓటమి తర్వాత కేసీఆర్? తన పాత్రను కేటీఆర్, హరీశ్‌రావుకు అప్పగించారు. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వంపై ఈ ఇద్దరూ కృష్ణార్జుల్లా పోరాడుతున్నారు. ఇదేసమయంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వరుసగా పార్టీని వీడుతున్నా, ఈ ఇద్దరు మాత్రం ఎక్కడా వెనక్కి తగ్గడం లేదు.అవకాశం చిక్కిన ప్రతి సమయంలోనూ ప్రభుత్వాన్ని కార్నర్ చేస్తున్నారు. దీంతో ఇద్దరు బావా బామ్మర్దులను ఆపితే? బీఆర్ఎస్‌లో మాట్లాడేవారే ఎవరూ ఉండరని? గులాబీదళంపై పైచేయి సాధించొచ్చని భావిస్తోంది కాంగ్రెస్. అందుకు తగ్గట్టు పావులు కదుపుతుండటంతోనే ఒకే సమయంలో కేటీఆర్, హరీశ్రావుకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ నిరసనలు చేస్తోందంటున్నారు. మొత్తానికి ఆపరేషన్ కృష్ణార్జునుల ఎపిసోడ్‌కు ఎలాంటి ముగింపు వస్తుందో? ఎవరు తగ్గుతారో?ఎవరు నెగ్గుతారో చూడాల్సి ఉంది.

### త్వరగా విధుల్లోకి చేరండి..

**ఢిల్లీ:** కోల్‌కతాలో జరిగిన ట్రైనీ డాక్టర్ అత్యాచారం, హత్య ఘటనను నిరసిస్తూ గత 10 రోజులుగా వైద్యులు దేశవ్యాప్తంగా ఆందోళన చేపడుతున్న విషయం తెలిసిందే. వైద్యుల నిరసనతో ఆసుపత్రుల్లో వైద్య సేవలకు అంతరాయం ఏర్పడుతోంది. దీంతో రోగులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఈ నేపథ్యంలో వైద్యులు సమ్మెను విరమించి తమ విధుల్లోకి చేరాలని దేశ అత్యున్నత న్యాయస్థానం కోరింది. ట్రైనీ వైద్యురాలి హత్యాచార కేసును సీజేఐ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం విచారిస్తున్న విషయం తెలిసిందే. ఆ బెంచ్‌లో జస్టిస్ జేబీ పర్దివాలా, మనోజ్ మిశ్రాలు ఉన్నారు. విచారణ సందర్భంగా జూనియర్, సీనియర్ డాక్టర్ల భద్రతపై సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. అయితే, డాక్టర్ల సమ్మెతో వైద్య సేవలపై తీవ్ర ప్రభావం పడుతోందని పేర్కొంది. ఈ మేరకు వైద్యులు వెంటనే సమ్మె విరమించి తమ విధుల్లోకి చేరాలని కోరింది. 'వైద్యులందరి భద్రత, సంక్షేమానికి సంబంధించిన విషయాలను కోర్టు పరిశీలిస్తున్నందున.. ప్రస్తుతం విధులకు దూరంగా ఉన్న వైద్యులు వీలైనంత త్వరగా తిరిగి విధుల్లోకి చేరాలని మేము కోరుతున్నాము' అని సుప్రీం ధర్మాసనం తెలిపింది.

మరోవైపు ఈ ఘటన నేపథ్యంలో.. సుప్రీంకోర్టు ఇవాళ ఓ జాతీయ టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది. డాక్టర్ల భద్రత గురించి టాస్క్ ఫోర్స్ చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. మెడికల్ ప్రొఫెషనల్స్ ఎవరైనా సరే.. వారికి సామాజిక భద్రత కల్పించడమే ఆ టాస్క్ ఫోర్స్ ఉద్దేశంగా పనిచేస్తుంది. దేశవ్యాప్తంగా డాక్టర్ల భద్రత గురించి ఏకాభిప్రాయాన్ని క్రియేట్ చేయాలని చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ తెలిపారు. ఈ మేరకు టాస్క్‌ఫోర్స్ బృందంలోని సభ్యుల పేర్లను కూడా సుప్రీం వెల్లడించింది.జాతీయ టాస్క్ ఫోర్స్ బృందం జాబితా: సర్జర్ వైస్ అడ్మిరల్ ఆర్ సరిన్, డాక్టర్ డీ నాగేశ్వర్ రెడ్డి, డాక్టర్ ఎం శ్రీనివాస్ , డాక్టర్ ప్రతిమా మూర్తి, డాక్టర్ గోవర్ధన్ దత్ పురి, డాక్టర్ సౌమిత్ర రావత్, ప్రొఫెసర్ అనితా సక్సేనా(ఎయిమ్స్ కార్డియాలజిస్ట్), ప్రొఫెసర్ పల్లవి సప్రే (ముంబై గ్రాంట్ కాలేజీ డీన్), డాక్టర్ పద్మ శ్రీవాత్సవ్ (ఎయిమ్స్ న్యూరాలజీ) ఉన్నారు. వీరితో పాటు భారత ప్రభుత్వ క్యాబినెట్ సెక్రటరీ, కేంద్ర ప్రభుత్వం హోం కార్యదర్శి, కేంద్ర ఆరోగ్యశాఖ కార్యదర్శి, జాతీయ మెడికల్ కమీషన్ చైర్‌పర్సన్, నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినర్స్ ప్రెసిడెంట్ ఆ జాబితాలో ఉన్నారు.

### స్థిరాస్తి వ్యాపారులకు ప్రభుత్వం అండ

హైదరాబాద్: స్థిరాస్తి వ్యాపారులకు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా సహకారం అందిస్తుందని, హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగంలో మరో భూమ్ రాబోతుందని మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎన్.ఉత్తమ్ కుమార్‌రెడ్డిలు పేర్కొన్నారు. స్థిరాస్తి వ్యాపారులకు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా సహకారం అందిస్తుందని, తెలంగాణ అభివృద్ధి, బ్రాండ్ ఇమేజ్ పెంచేలా ప్రభుత్వం పనిచేస్తుందని వారు స్పష్టం చేశారు. హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెషన్ సెంటర్‌లో కాన్ఫెడరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్స్ ఆఫ్ ఇండియా (క్రెడాయ్) తెలంగాణ సదస్సు 2024 ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిలు హాజరై మాట్లాడారు.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నిర్మాణ రంగంలో జరుగుతున్న అభివృద్ధికి అనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ లో మౌలిక సదుపాయాల కల్పనకు రూ.10 వేల కోట్లు కేటాయించిం దని ఆయన వెల్లడించారు. రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం, 162 కిలోమీటర్ల పొడవైన నెహ్రూ ఔటర్ రింగ్‌రోడ్డు, పివిఎన్‌ఆర్ ఎక్స్‌ప్రెస్ వే, హైదరాబాద్ మెట్రో రైలు, తాగునీటి సరఫరా వంటి ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు పునాది వేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని ఆయన కొనియాడారు. కృష్ణా, గోదావరి నదుల ఉభయ నదుల నీటిని హైదరాబాద్‌కు తీసుకొచ్చిన ఘనత ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వానిదే నన్నారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో యువరాజు ప్రభుత్వం మాత్రమే ఉండేదని, మీకు పనులు కావాలంటే ఆ ప్రభుత్వంలో కేవలం ఇద్దరిని మాత్రమే కలిస్తే సరిపోయేదన్నారు. అందులో ఒకరు ఫాంహౌస్‌లో ఉంటే ఇంకొకరు విదేశాల్లో సెల్ఫీలు దిగడం, ఫొటోలకు పోజులు ఇవ్వడం సరిపోయేదని కోమటిరెడ్డి ఎద్దేవా చేశారు. ఇప్పుడు అలా కాదని ఎవరైనా ఎప్పుడైనా మీ సమస్యలు తమ దృష్టికి తీసుకురావొచ్చని మంత్రి కోమటిరెడ్డి స్పష్టం చేశారు. క్రెడాయ్ సమస్యలు నేరుగా తమకు చెప్పొచ్చన్నారు. గత సర్కారు ఆరు లక్షల కోట్లు అప్పు చేసి వెళ్లిందని వేల కోట్ల కాళేశ్వరం కూలిపోయే పరిస్థితి వచ్చిందన్నారు.

### 22న రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు

హైదరాబాద్: రుణమాఫీకి సంబంధించి ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ, ఈనెల 22వ తేదీన అన్ని మండల కేంద్రాలు/నియోజకవర్గ కేంద్రాల్లో బీఆర్ఎస్ తరపున ధర్నా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు కేటీఆర్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పెద్ద సంఖ్యలో రైతన్నలు కాంగ్రెస్ పార్టీ రుణమాఫీ ప్రయోజనం పొందకపోవడంతో ఆందోళన చేస్తున్నారని అన్నారు. ఒకవైపు రాష్ట్ర ముఖ్యమంత్రి రెండు లక్షల వరకు అందరికీ రుణమాఫీ అయ్యిందని చెబుతుంటే.. మంత్రులు మాత్రం ఇంకా రుణమాఫీ పూర్తికాలేదని.. కార్యక్రమం కొనసాగుతుందని చెబుతున్నారని అన్నారు. ఎవరికీ తోచిన విధంగా వారు మాట్లాడుతూ రైతన్నలను అయోమయానికి, ఆవేదనకు గురిచేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. ఎన్నికలకు ముందు రెండు లక్షల వరకు రుణమాఫీని అందరికీ వర్తింపజేస్తామని కాంగ్రెస్ పార్టీ స్పష్టంగా హామీ ఇచ్చిందని కేటీఆర్ గుర్తుచేశారు. ఎన్నికలు కాగానే రైతు రుణమాఫీ కోసం రూ. 40 వేల కోట్ల రూపాయలు అవసరమని స్వయంగా ముఖ్యమంత్రే చెప్పారని.. కానీ కేబినెట్ మాత్రం కేవలం 31 వేల కోట్లకు మాత్రమే అనుమతిచ్చిందని అన్నారు. ఇక బడ్జెట్‌లో 26 వేల కోట్లకు మాత్రమే ఆమోదం తెలిపి రైతులను మోసం చేశారని తెలిపారు. బడ్జెట్‌లో కేటాయించిన రూ. 26 వేల కోట్లలో నుంచి కేవలం 18 వేల కోట్ల రూపాయలే ఖర్చు చేసి రైతులను నిలువునా ముంచినట్లు తీవ్రంగా మండిపడ్డారు.రైతు రుణమాఫీ జరగక ఆందోళన చేస్తున్న రైతులకు అండగా ఉండాల్సింది పోయి.. మంత్రులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులను మరింత గందరగోళానికి గురిచేస్తున్నారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం 40% మంది రైతులకు కూడా రుణమాఫీ లబ్ధి చేకూరలేదని, క్షేత్రస్థాయి నుంచి తమకు సమాచారం అందిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వైఖరి కారణంగా లక్షలాది మంది రైతన్నలు రోజు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి రైతుకు రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీని వెంటనే చేయాలని, ఈ మేరకు స్పష్టమైన ప్రకటన చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. డిసెంబర్ 9లోగా రుణమాఫీ చేస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి ఆ తర్వాత ఆగస్టు 15 అంటూ మరోసారి మాట తప్పారని మండిపడ్డారు. అడ్డగోలు ఆంక్షలు పెట్టి రైతులకు రుణమాఫీ అందకుండా చేసిన రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని ప్రజాక్షేత్రంలో ఎండగడతామని హెచ్చరించారు. లక్షలాది మంది రైతన్నలకు అండగా ఉండేందుకు ప్రధాన ప్రతిపక్షంగా ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకువచ్చేందుకే ఈనెల 22వ తేదీన అన్ని మండల కేంద్రాలతో పాటు నియోజకవర్గ కేంద్రాల్లో ధర్నా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు.

# అవిశ్రాంత శ్రామికుడు రాజీవ్ గాంధీ..

**నివాళులు అర్పించిన గద్వాల మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్**

**అక్షర విజేత గద్వాల్ టౌన్**నూతన టెక్నాలజీని పరిశ్రమల్లోకి తీసుకొచ్చి విదేశీ పెట్టుబడులకు నాంది పలికిన మార్గదర్శకుడు, భారత మాజీ ప్రధాని "స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగాగద్వాల పట్టణంలోని రాజీవ్ గాంధీ సర్కిల్ నందు ఆయన విగ్రహాన్నికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు....ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ బి.ఎస్. కేశవ్ మాట్లాడుతూ తన చివరి ఊపిరి ఉన్నంత వరకు...దేశం కోసం అవిశ్రాంతంగా శ్రమించిన ధీరుడని. నిరుపేదలకు అండగా నిలిచిన ఆపద్బాంధవుడని ఆయన కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధుసూదన్ బాబు, లత్తిపురం వెంకట్రామిరెడ్డి,డిటిడిసి నర్సింహులు, తుమ్మల నర్సింహులు, కొటేష్ నాయుడు, భాస్కర్ యాదవ్, శ్రీమన్నారాయణ,గోనుపాడు శ్రీనివాస్ గౌడ్,తిమోతి, టి.శ్రీనివాసులు,నాగులు యాదవ్, కలీం, ఎన్ టి ఆర్ జగదీష్, జయకృష్ణ, పెదొడ్డి రామకృష్ణ, ఆనంద్ గౌడ్,రంజిత్,జమ్మిచేడు ఆనంద్, సురేష్,బిల్డర్ రామకృష్ణ,కౌసర్ బేగ్, కృష్ణయ్య గౌడ్, బోరుబండి ఈరన్న,కుమ్మరి నారాయణ, జనార్ధన్,సతీష్, చేపల చిన్న,పరుశ,సత్యం తదితరులు ఉన్నారు



## టెక్నాలజీతోనే దేశాభివృద్ధి

**ఐటీ రంగాని దేశ ప్రజలకు రాజీవ్ గాంధీ పరిచయం చేశారు**

**నాదర్ గుల్ మాతృదేవోభవ అనాధాశ్రమంలో అన్నదానం చేసిన కేఎల్ఆర్**

**అక్షర విజేత మహేశ్వరం**మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట కార్పొరేషన్ నాదర్ గుల్ లో మాతృదేవోభవ అనాధాశ్రమంలో రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా అన్నదానం చేశారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. ఈసందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ... దేశాభివృద్ధి ఐటితోనే సాధ్యమని మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ టెక్నాలజీని అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. ఈ పదేళ్లలో బీజేపీ సర్కార్ చేసింది ఏమీ లేదన్నారు కేఎల్ఆర్. రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా అనాధల మధ్య జరుపుకోవటం సంతోషంగా ఉందని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. అనంతరం నాదర్ గుల్ జెడ్పీ హైస్కూల్ ను సందర్శించారు. ఈకార్యక్రమంలో బడంగ్ పేట కార్పొరేషన్ మేయర్ పారిజాత నర్సింహారెడ్డి సహా సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, బి. గోవర్ధన్ రెడ్డి, మర్రి హనుమంతరెడ్డి, బంగారు బాబు, పుట్టగళ్ల జగన్, సుభాన్ యాదవ్ తోపాటు కార్పొరేటర్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## చింతలపూడి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఎస్సీలకు కేటాయించాలి-బోడ అనీష్

**అక్షర విజేత: చింతలపూడి.** చింతలపూడి నియోజకవర్గ వ్యవసాయమార్కెట్ కమిటీ టఏఎంసిఊ చైర్మన్ పదవి ని (ఎస్సీ)లకు కేటాయించాలని ఈరోజు భీమడోలు లోని క్యాంపు కార్యాలయంలో ఏలూరు జిల్లా అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు ను మర్యాద పూర్వకంగా కలిసి బయోడేటా అందించిన ఐటీడీపీ చింతలపూడి నియోజకవర్గ అధ్యక్షులు బోడా అనీష్ కుమార్.బోడా అనీష్ కుమార్ మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పార్టీ గెలుపులో ఒక భాగమైన నేను ఏఎంసి చైర్మన్ పదవికి అర్హుడనని, జిల్లా అధ్యక్షుల వారికి, మరియు చింతలపూడి నియోజకవర్గ శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్ లకు బయోడేటా అందజేయడం జరిగిందనీ, 1982 లో తెలుగుదేశం పార్టీ ఏర్పడిన నాటినుండి ఇప్పటివరకు ఒక్కసారి కూడా దళితులకు ఏఎంసీ చైర్మన్ పదవి కేటాయించలేదని,ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటంను బహుమతిగా అందించి ఈసారి మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవిని దళితుడు ,యువకుడినైన తనకు కేటాయించి, దళితులకు తెలుగుదేశం పార్టీలో సముచిత స్థానం కల్పించాలని, జిల్లా అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు ను కోరడం జరిగిందని అన్నారు.బయోడేటా తీసుకున్న అనంతరం జిల్లా అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు మాట్లాడుతూ పార్టీలో కష్టపడిన వారికి తగిన గుర్తింపు ఉంటుందని, కేంద్ర పార్టీ పెద్దలు మరియు యువమంత్రి నారా లోకేష్ దృష్టిలో పెట్టి ఏఎంసీ చైర్మన్ కేటాయించేలా కృషి చేస్తానని సానుకూలంగా స్పందించారని అనీష్ కుమార్ అన్నారు.ఈ కార్యక్రమంలో చింతలపూడి నియోజకవర్గ సీనియర్ నాయకులు %�aa% నగర పంచాయతీ ప్రధాన కార్యదర్శి బోడ నాగభూషణం ,ఎస్సీ సెల్ టౌన్ కార్యదర్శి బోడ సాగర్, పీకా నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.



## చిలుకూరు అభయాంజనేయ స్వామి దేవాలయంలో మహా అన్నదానం.

**అన్నదానం పుణ్య కార్యం.**

**అక్షరవిజేత కోదాడ.** కోదాడ నియోజకవర్గం లోని చిలుకూరు మండలం చిలుకూరు నేషనల్ హైవే 167 రహదారిపై కొలువై ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో శ్రావణమాసం మంగళవారం రోజున మహా అన్నదాన కార్యక్రమాన్ని కొండాపురం గ్రామానికి చెందిన హెడ్ కానిస్టేబుల్ యరమాది లక్ష్మీనరసయ్య నాగమణి దంపతులు , గరినే బాబురావు దంపతులు ఈరోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న సామాజిక కార్యక్రమాలలో భాగంగా ఈరోజు చిలుకూరు అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో అన్నదానం ఏర్పాటు చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు, అదేవిధంగా సామాజిక కార్యక్రమాలకు దేవాలయాలకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని వారన్నారు. ఆలయ ధర్మకర్త రజనీకాంత్ శర్మ ఆంజనేయ స్వామికి తెల్లవారుజామున అభిషేకాలు ఆకు పూజ ఆంజనేయ స్వామి అష్టోత్తరాలు ,స్వామివారి కి ఘనంగా నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని దాత చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కొడారి వెంకటేశ్వరరావు, వైస్ చైర్మన్ మాధవరపు లక్ష్మయ్య, డైరెక్టర్ భద్రయ్య, కట్టెకోల చంద్రయ్య, పొందూరి రమేష్ ,లక్ష్మి ,రోజా భవాని ,భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## సిఎం రేవంత్ రెడ్డికి రాఖి కట్టినలిజెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇంచార్జీ సరితమ్మ



**అక్షర విజేత గద్వాల్ టౌన్**ఈ పండుగ వేళ రాఖీ కట్టిన సరితమ్మ పాటు రాష్ట్రంలోని ప్రతి ఆడబిడ్డ జీవితంలో పండు వెన్నెల లాంటి ఆనందాలు వెల్లివిరియాలని మనసారా కోరుకుంటున్నారు.

## రాజీవ్ గాంధీకి కాంగ్రెస్ నాయకుల నివాళులు



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి**కాగజ్ నగర్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం రాజీవ్ గాంధిజయంతి సందర్భంగా సిర్పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి రావి శ్రీనివాస్ వారిచిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వార్ల తిరుపతి, సినియర్ నాయకులు ఫైసల్ బిన్ సులేమాన్, హాజీ, ఎమ్మాజీ సంతోష్, ఆతర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవ కమిటీ ప్రత్యేక సమావేశం



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి**ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ టౌన్ పోలీస్ స్టేషన్ లో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులచే శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో డీఎస్పీ కరుణాకర్.. కమిటీ సభ్యులను ఉద్దేశించి నవరాత్రి సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, పాటించవలసిన నియమ నిబంధనల గురించి వివరించారు. పండుగను శాంతియుతంగా జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ శంకరయ్య, ఎస్సై అంజయ్య కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## భౌతిక దేహానికి నివాళులు అర్పించి కుటుంబానికి 10వేలు ఆర్థిక సహాయం అందించిన పీసీసీ సభ్యులు కర్నె శ్రీనివాస్

**అక్షర విజేత,పెద్ద శంకరంపేట్:**నారాయణఖేడ్ నియోజికవర్గం పెద్ద శంకరంపేట్ మండల్ కొత్తపేట గ్రామానికి చెందిన ప్రవీణ్ కుమార్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన విషయం తెలుసుకొని ఆయన బౌతికదేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు 10వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు,వారి కుటుంబ సభ్యులకు ఏళ్ల వెలలా అండగా ఉంటానని భరోసానిచ్చారు,వారితో మాజీ సర్పంచ్ విజయరావు,సోషల్ మీడియా కోఆర్డినేటర్ విజయ్, సంగమేష్, సతీష్,తదితరులు ఉన్నారు.

## నూతన బైక్ ను ప్రారంభించిన మాజీ జడ్పీటీసీ బాసు శ్యామల, హనుమంతు నాయుడు



**అక్షర విజేత గద్వాల్ టౌన్** జోగులాంబ గద్వాల జిల్లా నియోజకవర్గ గద్వాల్ పట్టణంలోని హనుమంతు నాయుడు స్వగృహం నందు కేటి దొడ్డి మండలం గువ్వలదిన్నె గ్రామానికి చెందిన నాగరాజు నూతన బైక్ ను బాసు శ్యామల, హనుమంతు నాయుడు ప్రారంభించి, వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్దెల బండ శేఖర్ నాయుడు, ఎస్. రాము,తిమ్మప్ప గౌడ్,రాజు నాయుడు,బాసు గోపాల్,మల్లికార్జున్, దోర్నాల వీరేశ్,కామేష్ మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద శంకరంపేట లో స్వచ్ఛందంగా బంద్...


### హిందూ సంఘాల ఆధ్వర్యంలో ప్రవేదురు గుండా ర్యాలీ..



**అక్షర విజేత,పెద్ద శంకరంపేట్:** పెద్ద శంకరంపేట్ బంగ్లాదేశ్ లో హిందువుల పై జరుగుతున్న దాడులు. అఘాయిత్యాలకు నిరసనగా మంగళవారం పెద్ద శంకరంపేట లో స్వచ్ఛందంగా వ్యాపార వాణిజ్య ఇతర సంస్థలు పాటించారు.. హిందూ సంఘాల ఐక్యవేదిక పిలుపుమేరకు పెద్ద శంకరంపేట లో రామాలయం నుండి పట్టణ పురవీధుల గుండా యువకులు బంగ్లాదేశ్ లో ఉన్న హిందువులను రక్షించాలి అంటూ నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు.. బంగ్లాదేశ్లో ఉన్న హిందువులను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు.. ఈ కార్యక్రమంలో పేట మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్.. మాజీ సర్పంచ్ అలుగుల సత్యనారాయణ.. బిజెపి మండల అధ్యక్షుడు కోణం విట్టల్.. హిందూ సంఘాల ఐక్యవేదిక బాధ్యులు సుభాష్ గౌడ్ రాజన్ గౌడ్ కందుకూరి రవీందర్ సీతారామారావు రవి వర్మ సతీష్ గౌడ్ శ్రావణ్ కృష్ణమూర్తి వీరప్ప ఆయా కుల సంఘాల బాధ్యులు.. వాణిజ్య వ్యాపార సంస్థల బాధ్యుల యువకులు పాల్గొన్నారు.

## మల్లికార్జున స్వామి దేవస్థానం టెండర్ల ప్రక్రియ ఖరారు

**అక్షర విజేత, కొమురవెల్లి:** సిద్దిపేట జిల్లా కొమరవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం యొక్క కూరగాయల సరఫరా కొరకు అన్ని ఐటమ్ ల టెండర్లు రేటు రూ.524/- ఎ.గోపాల్ అయినాపూర్ హెచ్చుపాటదారుగాతలనీలాలు



ప్రోగు చేసుకొను లైసెన్స్ హక్కు ఇప్పటి వరకు నాలుగు సార్లు టెండర్ నిర్వహించగా సరైన పాట రాకపోవడంతో ఐదవసారి హైదరాబాద్ దేవాదాయ శాఖ కమిషనర్ కార్యాలయంలో మంగళవారం రోజు నిర్వహించిన వేలం పాటలో ఆరుగురు వ్యక్తులు వేలం పాటలో పాల్గొనగా రుద్ర ఎంటర్ ప్రైసెస్ వారు హెచ్చు పాటాదారుగా రూ.61,20,000/- లు పాటపాడి ఉన్నందున కమిషనర్ ఉత్తర్వుల కోసం ప్రతిపాదనలు పంపి కమిషనర్ ఆమోదం పొందిన పిదప వీరికి ఖరారు చేయడం జరుగుతుంది. ఈ ప్రొక్యూర్మెంట్ ద్వారా ఆన్లైన్లో టెండర్ నిర్వహించిన అందులో ఎవరు పాల్గొనలేదనీ కార్యనిర్వాహణాధికారి తెలిపారు.

## పాఠశాల విద్యార్థులకు ఐ స్క్రీన్ టెస్టుల నిర్వహణ.

**అక్షరవిజేత కోదాడ**కోదాడ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు మంగళవారం నాడు ఐ స్క్రీన్ టెస్టులను నిర్వహించారు. డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ నిరంజన్ గారు, ఆర్ బి ఎస్ కే మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ శైలజ డాక్టర్ అశోక్ కుమార్ గారు మాట్లాడుతూ ఐదు నుండి పదవ తరగతి విద్యార్థులకు కంటి వ్యాధులను గుర్తించి దూరపు చూపు లోపాన్ని నివారణకు అద్దాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు కంటి ఆరోగ్యానికి తగిన సూచనలు ఐ ఎక్సర్సైజ్ పౌష్టికాహారం తీసుకోవడం చూపులోపాలని నివారించడానికి తగిన సూచనలను విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల కమీషనర్ ఏ రమాదేవి గారు మండల విద్యాధికారి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి సలీం షరీఫ్ గారు ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి మార్కండేయ, ఉపాధ్యాయుల బడుగుల సైదులు, ఏ పద్మావతి ఫార్మిస్ట్ మంగ, ఆప్తోమిట్రిస్టు లింగయ్య ఏఎన్ఎంలు కృషిద, కల్పన ఆశ వర్కర్ భవాని పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## వైద్య విద్యార్థి మౌమితను గ్యాంగ్ రేప్ చేసి హత్య చేసిన రాక్షసులను వెంటనే ఉరి తియాలి

### ఐజ అఖిల పక్ష కమిటీ డిమాండ్

**అక్షర విజేత అయ్యా** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మున్సిపాలిటీ కేంద్రంలో అఖిల పక్ష కమిటీ ఆధ్వర్యంలో కమిటీ అధ్యక్షులు చాకలి ఆంజనేయులు అధ్యక్షతన కలకత్తాలో వైద్య విద్యార్థిని పై అత్యాచారం చేసిన నిందితులను శిక్షించేదాకా వదిలేది లేదని వెంటనే ఆ రాక్షసులు ఎంతటి వారైనా, వెనుక ఎంతటి శక్తులు ఉన్న వదిలిపెట్టకుండా వెంటనే నెలరోజుల లోపు విచారణ చేసి ఉరితీయాలని కమిటీ డిమాండ్ చేసింది ఐజ మండల కేంద్రంలోని పాత బస్టాండ్ నుండి కొత్త బస్టాండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి మానహారంతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సంఘటన జరిగి వారం రోజులు అవుతున్న ఇంతవరకు నిదుతులను గుర్తించకపోవడం శోచనీయం, భారతదేశ%శీ% పెద్ద పోలీస్ వ్యవస్థ, విచారణ వ్యవస్థను కలిగి ఉన్న ఇప్పటికి దుండగులను పట్టుకోలేదంటే దీని వెనక ఎటువంటి ఎటువంటి దుర్మార్గ వ్యవస్థ, డ్రగ్ మాఫియా మెడికల్ మాఫియా ఉందో మనం అర్థం చేసుకోవచ్చు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో కమిటీ ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకటరాములు, టిఆర్ఎస్ జిల్లా కోఆర్డినేటర్ కురువపల్లయ్య, డాక్టర్ సాహెర్ మెడికల్ తిరుమలరెడ్డి, టిఆర్ఎస్వి విద్యార్థి నాయకులు వీరేశ్, ప్రజా సంఘ నాయకులు విజయభాస్కర్ రెడ్డి, వినోద్ కుమార్, సలీం, బిజెపి నాయకులు భగత్ రెడ్డి, మెట్రో నరసింహులు, స్వామిదాసు, టిడిపి జిల్లా నాయకులు సుధాకర్ గౌడ్, పులికల్ భీమన్న, గాంధ్ల శరణప్ప, విద్యార్థి నాయకులు కిరణ్ కుమార్, రైతు సంఘం గోపాల్ తాగూర్ కృష్ణ, మధు గౌడ్, మిట్టదొడ్డి నరసింహులు, రాజరత్నం స్వామిదాసు, తాండ్రపాడు రఘు, ఆచారి బిజెపి మండల అధ్యక్షుడు గోపాలకృష్ణ, లక్ష్మణ్ గౌడ్, పట్టణ ప్రముఖులు మండల ప్రజలు పాల్గొన్నారు.



## ఆధునిక సాంకేతిక విప్లవానికి ఆద్యుడు రాజీవ్ గాంధీ..

**అక్షర విజేత గద్వాల్ టౌన్**జయంతి వేడుకలో పూలమాలలు వేసి నివాళులు అర్పించిన..నాగర్‌కర్నూల్ పార్లమెంటు సభ్యుడు మల్లు రవి.జెడ్పి మాజీ చైర్ పర్సన్ సరితమ్మ.మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్..ఆధునిక సాంకేతిక విప్లవానికి ఆద్యుడు, టెలికాం రంగంలో సరికొత్త సంస్కరణలు తెచ్చి భారత దేశాన్ని టెక్నాలజీలో పరుగులు పెట్టించిన మహా ఘనత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీకి దక్కుతుందని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు మల్లు రవి అన్నారు. మంగళవారం రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకొని జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ సర్కిల్ నందు ఎంపి మల్లు రవి,జెడ్పి మాజీ జెడ్పి చైర్ పర్సన్,కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ, మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి విగ్రహాన్నికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో డిజిటల్ విప్లవానికి నాంది పలికింది రాజీవ్ గాంధీ అని అన్నారు. సైన్స్ అండ్ టెక్నాలజీకి పెద్దపీట వేస్తూ పలు సంస్కరణలు తీసుకొని వచ్చి సాంకేతిక విప్లవాన్ని అభివృద్ధి దిశగా నడిపించారని కొనియాడారు. సైన్స్ అండ్ టెక్నాలజీ అభివృద్ధి కోసం విమానయానం టెలి కమ్యూనికేషన్ కంప్యూటర్ల ఉత్పత్తులపై పన్నులు తగ్గించి ఆ రంగాన్ని ప్రోత్సహించాడని తెలిపారు. ఆ



మహనీయుడు ప్రవేశపెట్టిన ఆ సంస్కరణలతోనే ప్రస్తుతం దేశం టెక్నాలజీలో ముందుకు దూసుకుపోతుందన్నారు. దేశాన్ని మరింత అభివృద్ధి దిశగా నడిపించే ప్రయత్నంలో దేశం కోసం ప్రాణాలర్పించిన ఘనత ఆ మహనీయుడీ సొంతమన్నారు. భారతదేశ అభివృద్ధికి ఆయన ప్రవేశపెట్టిన సంస్కరణలు చిరస్థాయిగా నిలిచిపోతాయని తెలిపారు. ఆ మహానుభావుడిని ఆదర్శంగా తీసుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణని ప్రపంచంలో అభివృద్ధి లో మేటిగా నిలిపేందుకు కృషి చేస్తున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## అనుమతి లేకుండా ర్యాలీలు, ధర్నాలు నిర్వహించొద్దు

**అక్షర విజేత, కొమురవెల్లి:** సిద్దిపేట జిల్లాలో సిటీ పోలీస్ యాక్ట్ అమల్లో ఉన్నందున పోలీస్ అధికారుల ద్వారా ముందస్తు పరిమిషన్ లేకుండా ర్యాలీలు కానీ, ధర్నాలు కానీ, సమావేశాలు నిర్వహించకూడదనీ సిద్దిపేట జిల్లా ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు పోలీస్ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఎవరైనా ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించిన చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజాశాంతికి భంగం కలిగించే చర్యలు ఎవ్వరు చేపట్టిన ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. సిద్దిపేట పట్టణంలో తేది 16 ఆగస్టు 2024, 17 ఆగస్టు 2024 నాడు జరిగిన పలు సంఘటనలలో ఇప్పటికే ఇరు వర్గాల వారిపై కేసులు నమోదు చేయడం జరిగింది. రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా మంగళవారం రోజు కాంగ్రెస్ పార్టీ ర్యాలీ నిర్వహించడానికి ముందస్తుగా పర్మిషన్ తీసుకోవడం జరిగింది. అదేవిధంగా వేరే ఏ పొలిటికల్ పార్టీకి సమావేశాలు, ర్యాలీ లు నిర్వహించడానికి ఏలాంటి పర్మిషన్ ఇవ్వబడలేదు. కావునా ముందస్తు పర్మిషన్ లేకుండా ప్రజాశాంతికి భంగం కలిగించే విధంగా ర్యాలీలు, ధర్నాలు చేపడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం. ప్రశాంతమైన జిల్లాలో శాంతిభద్రతలకు ప్రజా జీవనానికి ఆటంకం కలిగించే ఇలాంటి చర్యలపై ఉపేక్షించేది లేదని ఏసిపి మధు తెలిపారు.

అక్షర విజేత

# కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ విగ్రహావిష్కరణ సభను విజయ వంతం చేయండి...

ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు
కొరివి కృష్ణ స్వామి సేవ సమితి, ధర్మారం
గ్రామ మాజీ సర్పంచ్ పిట్టల రాజు ముదిరాజ్‌లి
ముదిరాజ్ సంఘం జిల్లా సీనియర్ నాయకులు
జంగిడి శ్రీను ముదిరాజ్‌లి
ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు ధర్మాన ముదిరాజ్
ముదిరాజ్ మహా సభ ఉప అధ్యక్షులు
మ్యకల కనకయ్య ముదిరాజ్



**అక్షర విజేత గజ్వేల్ :** కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ విగ్రహావిష్కరణ సభను విజయ వంతం చేయాలని ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు కొరివి కృష్ణ స్వామి సేవ సమితి ధర్మారం గ్రామ మాజీ సర్పంచ్ పిట్టల రాజు ముదిరాజ్ అన్నారు.మంగళవారం జగదేవపూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల ఆగస్టు 25 వ తేదీన ఉదయం 11: 00 గంటలకు సిద్దిపేట పట్టణ కేంద్రంలో గ్రీన్ కలని ముస్తాభాద్ రోడ్డు చౌరస్తా లో ఏర్పాటు చేస్తున్న బహుజన నాయకుడు బడుగు.బలహీన వర్గాల ఆశాజ్యోతి ముదిరాజ్ జాతిపిత హైద్రాబాద్ తొలి మేయర్ .కుల సంఘాల ఆద్యుడు కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ విగ్రహావిష్కరణ సభను విజయ వంతం చేయాలని ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు కొరివి కృష్ణ స్వామి సేవ సమితి ధర్మారం గ్రామ మాజీ సర్పంచ్ పిట్టల రాజు ముదిరాజ్ అన్నారు.కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ విగ్రహావిష్కరణ కు ముఖ్యఅతిథులుగా నీలం మధు ముదిరాజ్. ఈటల రాజేందర్ ముదిరాజ్,బండ ప్రకాశ్ ముదిరాజ్, కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్,కొరివి కృష్ణ స్వామి రాష్ట అధ్యక్షులు పిట్ల నగేష్ ముదిరాజ్.విగ్రహ దాత అంగం పాండు ముదిరాజ్.రాష్ట ఉపాధ్యక్షులు తొడేటి సత్యం ముదిరాజ్.రాష్ట ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు కొట్టల యాదగిరిసిద్దిపేట జిల్లా ముదిరాజ్ మహా సభ యూత్ అధ్యక్షులు తిగుళ్ల సత్యం ముదిరాజ్. కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ సేవ సమితి సిద్దిపేట జిల్లా ఇన్చార్జి కొంతం శ్రవణ్ ముదిరాజ్. జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పడిగే ప్రశాంత్ ముదిరాజ్‌రాష్ట. జిల్లా మండల ముదిరాజ్ సంఘం నాయకులు యువజన నాయకులు గ్రామాల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు భారీ ఎత్తున కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ విగ్రహావిష్కరణ కు వస్తున్నట్లు తెలిపారు.పిలిస్తే కాదు తెలిస్తే రావాలి ముదిరాజుల నినాదం మన బలం బలగం ఐక్యత మన ఆత్మ గౌరవం కోసం తరలి రావాలని కోరారు

## రెండు లక్షలరూపాయల వరకు
# ఋణమాఫీ ప్రతి రైతుకు అందాలి

మాజీ ఎంపీపీ చిలుక రవీందర్



**అక్షర విజేత,చొప్పదండి:** చొప్పదండి తాజామాజీ ఎం పి పి చిలుక రవీందర్ రెండు లక్షల వరకు రైతు ఋణ మాఫి పై స్పందిస్తూ ప్రస్తుతం జరుగుతున్న రెండు లక్షలవరకు రైతు ఋణ మాఫీవిషయంలో చాలామంది లబ్ధిపొందలేకపోయిన రైతులు తమతమ బాధలను తెలుపుతూ విచారాన్నివ్యక్తం చేస్తున్నారు కుటుంబ ప్రామాణికత వలన కొందరైతే మరికొందరేమో మరో నిబంధనతో ఇల పలురకాల కారణాలతో ఋణమాఫీకాని రైతులు బ్యాంక్ లచుట్టుతిరుగుతూ, వ్యవసాయ అదికారుల చుట్టూ ప్రదిక్షణలుచేసుకుంటూ నానా యాతనలు పడుచూ ఇబ్బందిపడుతున్నారు ఋణమాఫీ ఐతే మాబ్రతుకులు బాగుపడతాయని ఎంతోఆశతోవున్నోళ్ళు కొందరైతే ఋణ విముక్తులవుతామని మరికొందరు రైతులు గంపెడుఆశలతోవున్న రైతులకు నిరాశ ఎదురైంది ఈవిధంగా నిరాశతోవున్న రైతుసోదరులను ఆదుకొని అండగావుండండి కాని నిబంధనలతో రైతులను నిర్లక్ష్యం చేయకండి మండలంలోని ఋణమాఫీపొందని రైతులపక్షాన ప్రభుత్వాన్ని కోరేదొక్కటే నిబందనలను సడలించి బ్యాంక్‌లో పంటల ఋణాలపై రెండు లక్షలరూపాయల వరకు అప్పు తీసుకున్న ప్రతి రైతుకు ఋణమాఫీని అందించి రైతాంగాన్ని ఆదుకోవాలని రాష్ట్రప్రభుత్వానికి విజ్ఞప్తి చ్నేన్నానని తెలిపినారు

# భారత్ బంద్ ను విజయవంతం చేద్దాం..!

మాల మహానాడు మండల అధ్యక్షులు తలారి శివలింగం



**అక్షర విజేత గజ్వేల్ :** ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకంగా ఈ నెల 21న భారత్ బంద్ కు పిలుపినివ్వడం జరిగింది. ఎస్సీ ఎస్టీ లను వర్గీకరిస్తూ సుప్రీంకోర్టు తీర్పు కు వ్యతిరేకంగా దేశంలో ఉన్న అన్ని ఎస్సీ ఎస్టీ సంఘాల పిలుపు మేరకు ఈ నెల21 న జరిగే భారత్ బంద్ ను విజయవంతం చేయాలని భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబెద్కర్ ఇచ్చిన హక్కులు కాపాడుకునేందుకు అన్ని ఎస్సీ ఎస్టీ సంఘాలు ఇచ్చిన కార్యాచరణ నేపథ్యంలో ప్రజాసంఘాలు అన్ని కూడా భాగస్వామ్యం అవుదాం. కేంద్రంలో ని భారతీయ జనతా పార్టీ మోదీ సర్కార్ రాజ్యాంగాన్ని మార్చే కుట్రలో భాగమే ఎస్సీ ఎస్టీ ల వర్గీకరణ అంశం, ఎస్సీ ఎస్టీ లను విభజిస్తున్ బీజేపీ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఎంతో ఉంది కావున ప్రతి ఒక్కరూ కూడా భారత్ బంద్ ను విజయవంతం చేయాల్సిందిగా కోరుతున్నాం.

# నగరంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ విస్తృత పర్యటన

**అక్షర విజేత, నిజామాబాద్ సిటి :** జిల్లా కేంద్రంలోని మునిసిపల్ పరిధిలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ, మునిసిపల్ కమీషనర్ మంద మకరంద్ లు కలసి మంగళవారం పలు డివిజన్ లో పర్యటించారు. మొదట దేవిటాకీస్ రోడ్ లో ఉన్న సర్వజనిక్ స్మశానవటిక, కంఠేశ్వర్ స్మశానవాటిక, గాజుల్ పేట్ స్మశానవాటికల్లో మౌలిక సౌకర్యల కల్పనలో భాగంగా ప్రహరీ గోడ, స్నానపు గదులు, బోర్, మోటర్, స్టోర్ రూమ్, వంటి సౌకర్యాలు నిర్మాణ కార్యక్రమాలు చేపట్టాలని ఎమ్మెల్యే, కమీషనర్ కు సూచించారు. సోమవారం కురిసిన భారీ వర్షానికి రైల్వే కామన్ వద్ద వాహనాలు చిక్కుకున్న సంఘటన ప్రాంతాన్ని ఎమ్మెల్యే, సందర్శించి దానికి గల కారణాలు కమిషనర్ ను అడిగి తెలుసుకొని ఇలాంటి అకాల వర్షాలకు ప్రజలు ఇబ్బందులు పడకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. డ్రైనేజీ పూడికలు, డ్రైనేజీ కాలువలు రోజు శుభ్రం చేయాలనీ మునిసిపల్ కమిషనర్, సిబ్బందికి సూచించారు. అలాగే నగరంలో డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ మురళి, ఏఈ పావని, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు, బీజేపీ మున్సిపల్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ న్యాలం రాజు, నాయకులు ప్రభాకర్, ఆకుల శ్రీనివాస్, శిలా శ్రీనివాస్, మున్సిపల్ ఉన్నత అధికారులు, నాయకులు పాల్గొన్నారు.



# కాపుగల్లు క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిగా ఝాన్సీ



**అక్షరవిజేత కోదాడ** కోదాడ మండల పరిధిలోని కాపుగల్లు క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిగా ఝాన్సీ బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీల్లో భాగంగా ఆమె చిమిర్యాల క్లస్టర్ నుంచి కాపుగల్లు కు వచ్చారు.ఈ సందర్భంగా మంగళవారం రైతు వేదికలో వివిధ కారణాల చేత రుణమాఫీ కానీ రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు.కాపుగల్లు, గణపవరం గ్రామాల రైతులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు

# కేజీబీవీ గీతాదేవి అంతిమయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి



**అక్షర విజేత గజ్వేల్:** సిద్దిపేట జిల్లా మర్కుక్ కేజీబీవీ లో విధులు నిర్వహిస్తున్న వి.గీతాదేవి ఆరోగ్యంగా ఉండి పాఠశాలలో చురుకుగా విధులు నిర్వహించే ఉపాధ్యాయుని చిన్న అనారోగ్య కారణంతో ఆసుపత్రికి వెళ్లి ఆకస్మాత్తుగా పరమపదించన విషాదకరమైన సంఘటన తెలుసుకొని మంగళవారం గీతాదేవి స్వగ్రామం లక్ష్మాపూర్ వెళ్లి భౌతిక కాయానికి నివాళు లర్పించి అంతిమయాత్రలో పాల్గొని కుటుంబ సభ్యులను ఓదార్చిన శాసనమండలి సభ్యులు కూర రఘోత్తంరెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ, రాష్ట్ర అధ్యక్షులతో పాటు పిఆర్టియు సిద్దిపేట జిల్లా శాఖ అధ్యక్షులు ఆదరాసుపల్లి శశిధర్ శర్మ, మర్కుక్ మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నారెడ్డి రామకృష్ణారెడ్డి, తుమ్మ కుమార్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు విరూపాక్ష వెంకటేశ్వర్ రెడ్డి, శ్రీమతి రజిత కేజీబీవీ మర్కుక్ ఎస్ఓ శ్రీమతి భాగ్యలక్ష్మి వరకు కేజీబీవీ ఉపాధ్యాయ బృందం మర్కుక్ మండల ఉపాధ్యాయులు తదితరులు అంతిమయాత్రలో పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్ధిక సహాయం

అక్షర విజేత,పెబ్బేరు:
పెబ్బేరు మునిసిపాలిటీ పరిదిలోని పదవ వార్డ్ కు చెందిన మేకల దేవమ్మ అనారోగ్యంతో మంగళవారం ఉదయం మృతి చెందారు.విషయం తెలుసుకున్న మాజీ రాజ్యసభ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి ఐదు వేల రూపాయలు, మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఐదు వేల రూపాయలు,పదవ వార్డ్ కౌన్సిలర్ పద్మావేణు మూడు వేలు రూపాయలను బాధిత కుటుంబానికి ఆర్ధిక సాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో వనం రాములు,వైనమోని భగవంతు ,తొండఆంజనేయులు, నీలయ్య,జంగం బీసన్న తదితరులు పాల్గొన్నారు.



# బాధితులకు సెల్ ఫోన్స్ అప్పగింత



**అక్షర విజేత,పెబ్బేరు:** పెబ్బేరు మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన వ్యక్తుల దొంగిలించబడ్డ సెల్ ఫోన్స్ మంగళవారం పెబ్బేరు ఎస్సై హరిప్రసాద్ రెడ్డి బాధితుల ఫిర్యాదు మేరకు తిరిగి వారికి అప్పగించారు. ఈ సందర్భముగా ఎస్సై మాట్లాడుతూ ఆండ్రాయిడ్ సెల్ ఫోన్ దొంగతనం జరిగిన ఎడల ఆలస్యం చేయకుండా వెంబడే ఆ ఫోన్ యొక్క %×వీజు×% నెంబర్ తో స్థానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసిన యెడల అట్టి ఫోన్ ఆచూకీ తెలుసుకోవడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ సురేష్ కుమార్,ఫోన్ ల బాధితులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోనే దేవరకొండకి ఐదో స్థానం దక్కించుకుంది



**అక్షరవిజేత, దేవరకొండ టౌన్**దేవరకొండ ఆర్టీసీ డిపో రాఖీపౌర్ణమి పండుగ సందర్భంగా ఆక్యుపెన్సీ రేషియో ఓ. ఆర్ లో ఉమ్మడి నల్గొండ రీజియన్లో మొదటి స్థానం, రాష్ట్ర స్థాయిలో 5వ స్థానం సాధించినట్లు డిపో మేనేజర్ తల్లాడ రమేశ్ బాబు తెలిపారు. డిపోలో ఉద్యోగులకు స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఇక ముందు కూడా ప్రయాణికులకు మెరుగైన సేవలందించి రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలపాలని ఉద్యోగులకు సూచించారు.

# రైతులను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు

**కోదాడ తాసిల్దార్ పై బదిలీ వేటు**

**ఇద్దరు రెవెన్యూ అధికారుల సస్పెండ్**



**అక్షర విజేత/కోదాడ:** వివిధ ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు రైతులను ఇబ్బందులకు గురిచేసినట్లయితే కఠిన చర్యలు తప్పవని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ హెచ్చరించారు. కోదాడ మండల పరిధిలోని కాపుగల్లు గ్రామానికి చెందిన రైతు పౌతి విషయములో రెవిన్యూ అధికారులు అవినీతికి పాల్పడటంతో విచారణ చేపట్టి చర్యలు తీసుకున్న జిల్లా కలెక్టర్ కోదాడ తాసిల్దార్ సాయి గౌడ్ పై బదిలీ వేటు వేస్తూ, అలాగే ఇద్దరు రెవిన్యూ అధికారులను సస్పెండ్ చేస్తూ సోమవారం ఆదేశాలు జారీ చేశారు.

# చొప్పదండి లో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి

**అక్షర విజేత,చొప్పదండి:** చొప్పదండి పట్టణంలో మంగళవారం స్వర్గీయ భారతరత్న మాజీ ప్రధాని కీర్తిశేషులు రాజీవ్ గాంధీ 80 వ జయంతి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్ ఆధ్వర్యంలో చొప్పదండి పట్టణంలో ఎన్టీఆర్ చౌరస్తాలో పూలమాలవేసినివాళులర్పించి జయంతి నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి తిరుపతి గౌడ్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ఆశయాలు ఆలోచనలు చాలా గొప్పవనీ దేశంలో 18 సంవత్సరాలలో నిండిన యువతకు ఓటు హక్కు కల్పించిన మొదటి వ్యక్తి, సాంకేతిక విప్లవం ఈరోజు ప్రతి కూలి పని చేసే వారి దగ్గర నుండి అందరి దగ్గర ఆ చేతిలో సెల్ ఫోన్ ఉన్నది అంటే ఆయన కృషి, ప్రచార చట్టంలో 73 74 అధికారం ద్వారా సెంట్రల్ నిధులు డైరెక్ట్ గా గ్రామపంచాయతీకి వేయడం జరిగింది, మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్,



వైస్ చైర్మన్ మునగాల రాజేందర్, కౌన్సిలర్ మానస గంగయ్య గౌడ్, మాజీ మార్కెట్ పురం రాజేశం, సీనియర్ నాయకులు మునీగాల చందు, కనుమల రాజశేఖర్ ,నిఖిల్ బొడిగె తిరుపతి నెట్టు శీను విద్యాసాగర్ పాల్గొన్నారు

# వ్యవసాయ అధికారులకు ఘనంగా వీడ్కోలు

**చారకొండ మండల ఏవో చిన్న హుస్సేన్**

**చారకొండ ఏఈఓ జి మంజుల**

**అక్షరవిజేత,చారకొండ:** చారకొండ మండల వ్యవసాయ అధికారి చిన్న హుస్సేన్,చారకొండ ఏఈఓ జి మంజుల కు మంగళవారం రైతు వేదిక భవనంలో వీడుకోలు సమావేశం నిర్వహించారు. పలువురు నాయకులు రైతులు ఘనంగా వారిని సన్మానించారు. వీడ్కోలు సమావేశంలో నాయకులు మాట్లాడుతూ చిన్న హుస్సేన్ గత ఎనిమిది సంవత్సరాలుగా మండలంలో ఏవోగా పనిచేస్తూ బదిలీపై కొల్లాపూర్ కు వెళ్లారు. మంజుల ఏడు సంవత్సరాలుగా ఏఈఓ గా పనిచేస్తూ బదిలీపై మాదారం వెళ్లారు. ఏఓ చిన్న హుస్సేన్ చారకొండ మండలం నూతనంగా ఏర్పడిన తర్వాత మండలానికి మొదటి ఏవో గా వచ్చి మండల రైతులకు అందుబాటులో ఉండి రైతు సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ,రైతులకు భూసార పరీక్షలు నిర్వహించి భూమిలో ఎలాంటి పంట వేయాలని రైతులకు సూచనలు సలహాలు ఇచ్చి,మండల రైతులు ఫోను చేస్త చాలు తక్షణమే స్పందించి రైతుల ద్వారా సమాచారం సేకరించి వారికి అందుబాటులో ఉండేవారని,రైతులకు సబ్సిడీపై రైతు పరికరాలను,రైతుబంధు,రైతు బీమా లాంటి పథకాలు సమర్థవంతంగా పనిచేసి రైతులకు చేరే విధంగా కృషి చేశారని పలువురు నాయకులు అభినందించారు. ఏవో మరెన్నో ఉన్నత పదవులు చేపట్టి రైతులకు అండగా ఉండాలని మండల రైతులు,ప్రజా ప్రతినిధులు కోరారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాల నుండి మండల రైతులు, ప్రజాప్రతినిధులు,అధికారులు యువకులు అందరు సహకరించారని,వారందరికీధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ జెల్ల గురువయ్య గౌడ్,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు జూపల్లి వెంకటయ్య యాదవ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బలరాం గౌడ్,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రవీందర్,రైతులు పెద్దలు జెల్ల కృష్ణయ్య,సింగిల్ విండో సీఈవో వెంకటయ్య,మండల వ్యవసాయ అధికారులు,మండలంలోని విత్తనాలు ఫర్టిలైజర్ పెస్టిసైడ్ డీలర్లు,మండలంలోని వివిధ గ్రామాల రైతులు,ప్రజలు పాల్గొన్నారు.



## రుణమాఫీ విషయంలో

# రైతాంగాన్ని కాంగ్రెస్ సర్కార్ మోసం చేసింది

**రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి దమ్ముంటే**

**రుణమాఫీ పై శ్వేత పత్రం విడుదలచేయాలి**

**రాష్ట్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దగ్ధం**

**బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ**

**చొప్పదండి పట్టణ అధ్యక్షులు బత్తిని ప్రశాంత్**

**అక్షర విజేత,చొప్పదండి:** రుణమాఫీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగాన్ని మోసం చేసిందని చొప్పదండి బిజెపి పట్టణ అధ్యక్షులు బత్తిని ప్రశాంత్ ఆధ్వర్యంలో స్థానిక తెలంగాణ చౌరస్తా వద్ద రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేసి నిరసన తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చేపురీ సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గోరంత రుణమాఫీ చేసి, నిస్సిగ్గుగా కొండంత ప్రచారం చేసుకుంటుందని ,అసెంబ్లీ ఎన్నికలకు ముందు సోనియా గాంధీ పుట్టిన రోజు కానుకగా డిసెంబర్-09 నాటికి 40వేల కోట్ల రూపాయల రైతు రుణ మాఫీ ఏకకాలంలో చేస్తాన్నన్న రేవంత్ రెడ్డి మాట మీద నిలబడలేదన్నారు.'డిసెంబర్-09న రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నెరవేర్చలేక పార్లమెంట్ ఎన్నికల ముందు మరో నాటకానికి తెరలేపిండని, . ఆగస్టు-15తేదీ వరకూ 31వేల కోట్లు మాఫీ చేస్తానని ఎన్నికలలో ఊదరగొట్టి, 9వేల కోట్లు కోత పెట్టిండన్నారు. మాట తప్పడమే నా నైజం అనే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన నిజస్వరూపాన్ని ఈ రోజు బట్టబయలు చేసుకున్నడని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం



నిజంగా రెండు లక్షల రుణమాఫీ చేస్తే 22 లక్షల మంది రైతులే ఉంటరా..?. రూ. 17,869 కోట్లు మాత్రమే అవుతాయా?. ఈ ఒక్క విషయంతోనే మీ రుణమాఫీ పచ్చి అబద్దం అని తేలిపోతున్నదని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగాన్ని దగా చేశారనన్నది స్పష్టంగా తేలి పోయిందన్నారు. రేవంత్ రెడ్డి రైతు ద్రోహానికి పాల్పడ్డని , రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వానికి దమ్ముంటే వెంటనే రుణమాఫీపై శ్వేత పత్రం విడుదల చేయాలని ,అలాగే అర్హులైన ప్రతి ఒక్కరికి రుణమాఫీ చేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి చిల్ల శ్రావణ్, పట్టణ ఉపాధ్యక్షులు గుండెటి శివశంకర్, జిట్ట కుమార్, దళిత మోర్చ పట్టణ అధ్యక్షులు వడ్లూరి సుధాకర్, గుర్రం సమర సింహా రెడ్డి,తాడురి శివకృష్ణ, చల్ల అనూష్, సిరిపురం గంగారాం, గంగు సంపత్,సుల్వా సంతోష్, స్వర్గం కల్యాణ్, ఎలిగేటి సుమన్,ఆకాశ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల అరెస్టులను ఖండించిన మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి

**అక్షరవిజేత,పాపన్నపేట**రాష్ట్రవ్యాప్తంగా అనేక జిల్లాల్లో రుణమాఫీ కాలేదంటు శాంతియుతంగా నిరసన తెలుపుతున్న రైతులను పోలీసుల అక్రమ అరెస్టులను మెదక్ మాజీ ఎమ్మెల్యే పి శశిధర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వం రైతుల పై అప్రజాస్వామికంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. రుణమాఫి కానీ రైతులు కలెక్టర్ ఆఫీసుల చుట్టూ,వ్యవసాయ అధికారుల చుట్టూ, బ్యాంకుల చుట్టూ తిరుగుతూ కాళ్లు అరిగేలా విసిగి వేసారి పోతున్నారన్నారు. ఎం చేయాలో తెలియకనే రోడ్డు పై ఆందోళన చేస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేలా ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు. అన్ని జిల్లాల్లోనూ ఇదే పరిస్థితి కనిపిస్తుందన్నారు. ఈ సమస్యకు పరిష్కారం చూపకుండా పోలీసులను పురమాయించి అనగదొక్కే ప్రయత్నం చేయడం చాలా దుర్మార్గమైన చర్య అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతులందరికీ తమ ఎన్నికల మ్యానిఫెస్టోలో పొందుపరిచిన విధంగా రెండు లక్షలు వరకు రుణమాఫీ చేస్తానని చెప్పడం జరిగిందో, దాన్ని తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదీకాక రుణమాఫి చేయకుండానే పూర్తయిందని ఆనేక మంది మంత్రులు ప్రకటన చేయడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. ఆందోళనకు దిగిన రైతుల పై కేసులు నమోదయ్యాయి వాటిని తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అన్ని జిల్లాల్లోనూ రైతుల రుణమాఫి కానీ వారిని గుర్తించి రెండు లక్షల రూపాయలకు వరకు రుణమాఫీ చెయ్యాలని ప్రభుత్వాన్ని శశిధర్ రెడ్డి డిమాండ్ చేశారు.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# తెలంగాణ ప్రజలను నిండా ముంచింది కాంగ్రెస్ పార్టీయే

**-అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్**



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ఇందిరమ్మ రాజ్యస్థాపన అంటు తెలంగాణ ప్రజలను నిండా ముంచింది కాంగ్రెస్ పార్టీయే అని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు. మంగళవారం నగరంలోని జిల్లా బిజేపి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఆరు గ్యారంటీలు, ఐదు డిక్లరేషన్లు, 420 హామీలతో యావత్ తెలంగాణ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చింది కాంగ్రెస్ పార్టీ అని ఆయన ఆరోపించారు. రైతు రాజ్యం అంటూనే రైతులను నిండా ముంచింది కాంగ్రెస్ పార్టీ, వరంగల్ భద్రకాళి అమ్మవారి సాక్షిగా కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ ఇచ్చిన హామీలకు విలువే లేదని, ఇప్పటికి అమలుకు నోచుకోలేదని అన్నారు. గత బిఆర్ఎస్ పార్టీ హయాంలో తెలంగాణ రాష్ట్రం రైతు ఆత్మహత్యలలో 3వ స్థానంలో ఉంటే కాంగ్రెస్ పార్టీ రైతులను మోసం చేయడంలో మొదటి స్థానంలో ఉందన్నారు. వంద రోజుల్లో అమలు చేస్తానని రైతు భరోసా గ్యారంటీ కింద రైతులకు, కౌలు రైతులకు ఎకరానికి 15000, రైతు కూలీలకు 12000, పంట బోనస్ 500 విటన్నిటికీ కాంగ్రెస్ పెద్ద గాడిద గుడ్డు పెట్టిందని, ఇదేనా కాంగ్రెస్ రైతు రాజ్యమని ఆయన దుయ్యాబట్టారు. రుణమాఫీ ఒక మాయాజాలమని, డిసెంబర్ 9 సోనియామ్మ జన్మదినానికి ఏక కాలంలో 2 లక్షల రుణమాఫీ అని చెప్పి 31 వేల కోట్లతో 32.50 లక్షల మందికి రుణమాఫీ చేస్తానాన్న కాంగ్రెస్ మూడు దాఫాలుగా రాష్ట్రావ్యాప్తంగా 22,37,848 మంది రైతులకు 17,933 కోట్లు మాత్రమే అందించిందని అన్నారు. అర్హులైన రైతులు బ్యాంకుల ముందు ధర్నా చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఆర్మూర్ బహిరంగ సభలో రేవంత్ సిద్దుల గుట్ట సాక్షిగా ఎటువంటి నిబంధనలు లేకుండా రుణమాఫీ చేస్తానని, రైతన్నలను మోసం చేసింది 2.25 లక్షల రైతులు ఉన్న జిల్లాలో లబ్ధిపొందింది 78,748 మాత్రమే, రైతులకు వ్యవసాయానికి నిరంతర 24 గంటల కరెంటు అని కోతలు పెడుతున్న పరిస్థితి మనం చూస్తున్నామని అన్నారు. ఇదేనా కాంగ్రెస్ పార్టీ రైతు రాజ్యం అని ప్రశ్నిస్తున్ననన్నారు. కాంగ్రెస్ అంటేనే రైతు బక్ష పార్టీ అని, బిజెపి అంటేనె రైతు పక్షపార్టీ, బిజెపి కేంద్రంలో వచ్చాక ఈ దేశానికి వెన్నుముక అయినా రైతును రాజు చేయడానికి అనేక సంక్షేమ పథకాలు, సాంకేతిక పరిజ్ఞానని అందుబాటులోకి తేవడం జరిగిందన్నారు. ఐదు రాష్టాలకు ఉపయోగపడే రామగుండము ఎరువుల ఫ్యాక్టరీ పునరుద్దరణకు 6500 కోట్ల వ్యయంతో పునరుద్ధరించి జాతికి అంకితం చేసిన ఘనత నరేంద్రమోదీదే అని అన్నారు. అకాల వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులకు భరోసా, పసల్ భీమా పథకం (ఎకరానికి 20వేల నష్టపరిహారం) తెచ్చింది కేంద్ర ప్రభుత్వమని, నరేంద్రమోదీ కిసాన్ సన్మాన్ నిధి ద్వారా 6వేల రూపాయలు రైతులకు అందించడం జరుగుతుందన్నారు. ఎరువులపైన సబ్సిడీ యూరియా అసలు ధర 2503 మనం చెల్లిస్తుంది 266 మిగతా 2236 రూపాయలు కేంద్ర ప్రభుత్వం చెల్లెస్తుందన్నారు. పాడి రైతులకు కేంద్రం 50 శాతం సబ్సిడీతో యువ రైతులకు డైరీ ఫామ్ లను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం నరేంద్రమోడీదని, తెలంగాణ ప్రజలందరు కాంగ్రెస్ పాలన పట్ల విసుగుచెంది, పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పడం మనమందరం చూసామని అన్నారు. కాంగ్రెస్ పార్టీని నమ్ముకుంటే ఈ రాష్టంలో ఆత్మహత్యలు తప్ప ఇంకా ఏమి మిగలవని, ఇప్పటికే కర్ణాటకలో 1200 రైతులు ఆత్మహాత్యాలు చేసుకున్నారని అన్నారు. ఇందిరమ్మ పాలన అంటే ఎమర్జెన్సీ పాలన, ఆత్మహాత్యాల పాలన, దోపిడీ పాలన, నాగారం బొందెం చెరువు కబ్జాల వెనుక బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల హస్తం సామాన్య ప్రజలను నకిలీ సర్టిఫికెట్లు సృష్టించి మోసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, మోసపోయిన ప్రజలకు న్యాయం చేయాలనీ కలెక్టర్ కి విజ్ఞప్తి చేసామన్నారు.

# భారీ వర్ష సూచన నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

**-కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి** : గత కొన్ని రోజుల నుండి జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తుండగా, రానున్న ఐదు రోజులు మరింత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ సూచనలు చేసిన నేపథ్యంలో అధికారులు, సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆదేశించారు. భారీ వర్షాల వల్ల ఎలాంటి పరిస్థితి ఉత్పన్నమైనా, సమర్ధవంతంగా ఎదుర్కొనేలా క్షేత్రస్థాయి సిబ్బందిని సమాయత్తం చేయాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతికుమారి మంగళవారం భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నూతన ఆర్.ఓ.ఆర్ ముసాయిదా బిల్లు-2024 పై వర్క్ షాప్ ఏర్పాటు, ధరణి, ఎల్.ఆర్.ఎస్ పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం అంశాలపై జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వీ.సీ అనంతరం కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులతో సమావేశమై కీలక సూచనలు చేశారు. జిల్లాలో వర్షాల వల్ల నెలకొని ఉన్న పరిస్థితుల గురించి సంబంధిత శాఖల అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సోమవారం మధ్యాహ్నం కురిసిన కుండపోత వర్షానికి జిల్లా కేంద్రంలోని కంఠేశ్వర్ కమాన్ వద్ద వర్షపు జలాలు నిలిచిపోయి ఒకింత ఇబ్బందులు ఎదురైన విషయాన్ని ప్రస్తావిస్తూ, ఇలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సాధారణ జన జీవనానికి ఎలాంటి ఆటంకాలు కలుగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. భారీ వర్షాల వల్ల ఎక్కడ కూడా ప్రాణ నష్టం, ఆస్తి నష్టం వంటివి వాటిల్లకుండా చూడాలన్నారు. వర్షపు జలాలు రహదారుల పై నుండి ప్రవహించే సమయాలలో లెవెల్ వంతెనలు, కాజ్ వేలు, ఇతర సమస్యాత్మక ప్రాంతాల మీదుగా రాకపోకలను నిషేధిస్తూ, ఇతర ప్రాంతాల మీదుగా వాహనాలను దారి మళ్లించాలని సూచించారు. వర్షాల వల్ల ఎక్కడైనా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు నీట మునగడం, విద్యుత్ తీగలు తెగిపోవడం, కరెంటు స్తంభాలు కూలితే వాటి పునరుద్ధరణ పనులను తక్షణమే జరిపించాలని ట్రాన్స్కో ఎస్.ఈ రవీందర్ ను ఆదేశించారు. జిల్లాలో ప్రస్తుతం పరిస్థితి పూర్తిగా సాధారణ స్థాయిలోనే ఉందని అన్నారు. అయినప్పటికీ వాతావరణ శాఖ హెచ్చరికలకు అనుగుణంగా రానున్న ఐదు రోజులలో భారీ వర్షాలు కురిస్తే, వర్ష ప్రభావిత ప్రాంతాల నుండి ఏదైనా సమాచారం అందిన వెంటనే సహాయక చర్యలు చేపట్టేలా సిబ్బందిని సమాయత్తపర్చాలని అధికారులకు హితవు పలికారు. కాగా, ధరణి సమస్యలను పరిష్కరించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన నూతన ఆర్.ఓ.ఆర్ ముసాయిదా బిల్లు-2024 పై ప్రజల నుంచి సీసీఎల్ఏవెబ్సైట్ (%షష.ఎఎశ్రీఝ.వశ్రీఖఅస్త్రుఉ.స్త్రశీజ.ఱఅ%) ద్వారా సూచనలు, సలహాలు స్వీకరించడం జరుగుతోందని అన్నారు. దీనిపై జిల్లా స్థాయిలోనూ మేధావులు, రెవెన్యూ చట్టం పట్ల అవగాహన కలిగి ఉన్న వారితో వర్క్ షాప్ నిర్వహించి, వారి నుండి సేకరించిన అభిప్రాయాలను క్రోఢీకరించి సీసీఎల్ఏ ప్రిన్సిపల్ సెక్రెటరీకి పంపించేలా తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టరేట్ అధికారులను ఆదేశించారు. ధరణి, ఎల్.ఆర్.ఎస్ పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించేందుకు చొరవ చూపాలని, వారం పది రోజుల్లోపు అన్ని దరఖాస్తులను పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ ఎం.మకరంద్, ట్రైనీ కలెక్టర్ సంకేత్, ఆర్ అండ్ బీ, ఆర్టీసీ, పంచాయతీరాజ్, వ్యవసాయ, వైద్యారోగ్య, రెవెన్యూ, ఇరిగేషన్, ట్రాన్స్కో, మున్సిపల్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీకి నివాళులు అర్పించిన మంత్రి జూపల్లి

**వరంగల్, ఆగస్టు 20**మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా మంగళవారం వరంగల్ పట్టణంలోని రాజీవ్‌గాంధీ విగ్రహానికి ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ..రాజీవ్ గాంధీ ప్రధానిగా ఉన్న సమయంలో బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషిచేశారని కొనియాడారు. ప్రస్తుతం దేశ ప్రజలు అనుభవిస్తున్న సాంకేతికకు రాజీవ్ గాంధీ ఆద్యుడని తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, వరంగల్ (వెస్ట్) ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు, వరంగల్ ఎంపీ కడియం కావ్య, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# దేవరకొండ పట్టణంలో రాజీవ్ గాంధీ జయంతి...



**అక్షరవిజేత, దేవరకొండ టౌన్**దేవరకొండ పట్టణంలో దేశ మాజీ ప్రధాని, దివంగత నేత రాజీవ్ గాంధీ జయంతి వేడుకల్ని మంగళవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు యూనూస్, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**రాజీవ్ గాంధీ ఆశయ సాధన కోసం పార్టీ శ్రేణులంతా కృషి చేయాలి...**



**అక్షర విజేత/కోదాడ:**భారత మాజీ ప్రధాని, దివంగత నేత రాజీవ్ గాంధీ జయంతిని మంగళవారం కోదాడలోని రంగ థియేటర్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. అనంతరం రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ దేశానికి సుస్థిరత పాలన, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కుతుందని తెలిపారు. దేశ ప్రజల సంక్షేమం కోసం రాజీవ్ గాంధీ ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేశారని అన్నారు. రాజీవ్ గాంధీ ఆశయ సాధన కోసం పార్టీ శ్రేణులంతా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, పలువురు కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేవరకొండలో వాహనాల బహిరంగ వేలం

దేవరకొండ ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ కేసులలో పట్టుబడి సీజ్ చేసిన వాహనాలకు ఈనెల 22న ఎక్సైజ్ కార్యాలయం వద్ద బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ సీఐ ఎస్.శ్రీనివాస్ తెలిపారు. జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ సూపరింటెండెండ్ ఆధ్వర్యంలో కొనసాగే ఈ వేలంపాటలో పాల్గొనేవారు ముందుగా రూ.10 వేలు డిపాజిట్ చెల్లించాలని తెలిపారు. వాహనాలు దక్కని వారికి డిపాజిట్ తిరిగి ఇవ్వబడుతుందని పేర్కొన్నారు.



అక్షర విజేత

## పోలీసు సిబ్బంది పిల్లలను అభినందించిన సీపీ




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి** : నీట్ లో సీటు లభ్యమైన సిబ్బంది పిల్లలను, 5 ప్రభుత్వ ఉద్యోగాలు సాదించిన సిబ్బంది పిల్లలను పోలీస్ కమీషనర్ కల్మేశ్వర్ మంగళవారం నిజామాబాద్ పోలీస్ కమీషనరేటులో పూల మాలలతో, శాలువాలతో సత్కరించి అభినందించారు. నీట్ లో సీటు లభ్యమైన పోలీసు సిబ్బంది ఎ.లాస్య, ఎస్.స్నేహల్, జె.మౌన, ఆర్.కావేరీ ఉద్యోగాలు సాధించి సత్తా చాటారు. ఇస్రోలో ఇంటర్వ్యుకు ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ 24 గంటల పాటు విధినిర్వహణలో నిమగ్నమై ఉండటం వల్ల సిబ్బంది అందరు తమ కుటుంబాల అలనాపాలనా గురించి అంతగా శ్రద్ధ కనబరిచెందుకు సమయం ఉండదని, అయినప్పటికీ ఈ లోటును అధిగమిస్తూ తమ సిబ్బంది పిల్లలు చదువులో రాణిస్తూ అత్యుత్తమ మార్కులు సాధించడం, ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపిక కావడం ఎంతో అభినందనీయమని అన్నారు. ఇదేవిధంగా మిగతా సిబ్బంది పిల్లలు కూడా వీరిని స్ఫూర్తిగా తీసుకొని తల్లిదండ్రులు కష్టాలను సార్ధకతను చెయలని తెలియజేశారు. ఈ సందర్భంగా అదనపు డిసిపి (అడ్మిన్) బి.కోటేశ్వర రావు, ఆర్మ్డ్ రిజర్వ్ ఎసిపి నాగయ్య, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు షకీల్ పాషా, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నేడే భారత్ బంద్

**మాలల చైతన్య సమితి వనపర్తి జిల్లా అధ్యక్షుడు రవీందర్,దాస్**

**అక్షర విజేత వీపనగండ్ల:**ఎస్సీ,ఎస్టీ లను వర్గీకరిస్తూ సుప్రీంకోర్టు తీర్పుకు వ్యతిరేకంగా దేశంలోని అన్ని ఎస్సీ,ఎస్టీ సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం



జరిగే భారత్ బంద్ ను విజయవంతం చేయాలి. మాలల చైతన్య సమితి వనపర్తి జిల్లా అధ్యక్షుడు ఏటూరి రవీందర్ దాస్ అన్నారు భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ప్రసాదించిన హక్కులను కాపాడుకునేందుకు దేశంలోని అన్ని ఎస్సీ,ఎస్టీ సంఘాలు ఐక్యంగా కార్యాచరణ ప్రకటించిన నేపథ్యంలో జరుగుతున్న ఈ పోరాటంలో మనమందరం భాగస్వాములు కావలసిన అవసరం ఉంది. కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ, మోది సర్కారు రాజ్యాంగాన్ని మార్చే కుట్రలో భాగమే ఎస్సీ ఎస్టీ లో వర్గీకరణ అంశం ఎస్సీ,ఎస్టీ లను విభజించి పాలిస్తున్న బిజెపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాల్సిన సమయం ఇది. సుప్రీం కోర్టు తీర్పు ముఖ్యంగా విద్యార్థుల భవిష్యత్తు పై తీవ్రంగా ప్రభావం చూపుతుంది. కాబట్టి ఎస్సీ ఎస్టీ విద్యార్థిని, విద్యార్థులు, ఎస్సీ,ఎస్టీ ఉద్యోగ సంఘాల నేతలు, బిజెపి లో ఉన్న ఎస్సీ ఎస్టీ నేతలు, ఇతర పార్టీల నాయకులు అందరూ భారత్ బంద్లో పాల్గొనాలి.బుధవారం జరిగే భారత్ బంద్ను విజయవంతం చేయాలని కోరుతున్నాను.

## విద్యార్థులకు దుస్తులు పంపిణీ

**అక్షర విజేత, మోర్తాడ్** : బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండవ విడత ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ మెంబర్ యమ్మాజీ వసంత, ఐకేపి సీసీలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఏకరూప దుస్తులను విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐకెపి వివో లు, సిఏలు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ ఆశయాలను సాధించాలి....

**అనంతగిరిలో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి**

**అక్షర విజేత/అనంతగిరి:**భారతదేశ మాజీ ప్రధాని, భారతరత్న రాజీవ్ గాంధీ ఆశయాల సాధనకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని ముస్కు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన జయంతి సందర్భంగా మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాజీవ్ గాంధీ జీవితం దేశానికి అంకితం, యువతకు ఎన్నో మార్గదర్శకాలను దిశానిర్దేశం చేశాడని పార్టీ కోసం తన జీవితాన్ని అంకితం చేశాడని సాంకేతిక పరిజ్ఞానాన్ని యువతకు పరిచయం చేసింది రాజీవ్ గాంధీ అని రాజీవ్ ను నేటి యువత ఆదర్శంగా తీసుకొని వారి ఆశయాల సాధన కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కొండపల్లి వాసు, బాపూజీ రెడ్డి, మండల సీనియర్ నాయకులు బుర్ర పుల్లారెడ్డి, దేగ కొండయ్య, మండల ప్రధాన కార్యదర్శి జొన్నలగడ్డ కోటేశ్వరరావు మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చిలకమూడి శ్రీను, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ నాగుల్ మీరా అనంతగిరి మాజీ సర్పంచ్ వెన్నెపల్లి వెంకటేశ్వర్లు, అమీనాబాద్ మాజీ సర్పంచ్ ముత్తినేని కోటేశ్వరరావు, ఖానాపురం మాజీ సర్పంచ్ జొన్నలగడ్డ శ్రీనివాసరావు మొగలాయకోట మాజీ




సర్పంచ్ రాఘవరెడ్డి మొగలాయి కోట గ్రామ శాఖ సింగిరెడ్డి కిరణ్ రెడ్డి గొండ్రియాల గ్రామ శాఖ గొట్టేముక్కల బాబురావు బొజ్జగూడెం తండా గ్రామ శాఖ ధరావత్ సైదులు గొండ్రియాల ఉమామహేశ్వర దేవాలయ చైర్మన్ ఏటుకూరి రమేష్ మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నాగేంద్రబాబు సీనియర్ నాయకులు పాకనాటి రాఘవరెడ్డి మండల కార్యదర్శి గద్దె రామారావు, ఖానాపురం మాజీ సర్పంచ్ గింజపల్లి రఘు సీనియర్ కాంగ్రెస్ నాయకులు హనుమంతు వెంకటేశ్వర్లు కత్రం జ్ఞానేంద్ర రెడ్డి , భూక్య నారాయణ, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలి

**విద్యా సంస్థలకు సెలవులపై కలెక్టర్లదే నిర్ణయం**


**పదిరోజుల్లో ధరణి దరఖాస్తులు పరిష్కరించాలి**

**23, 24 తేదీల్లో నూతన "రెవెన్యూ" ముసాయిదాపై జిల్లాల్లో వర్క్ షాప్ లు.**

**ఎల్ఆర్ఎస్ పర్యవేక్షణకు ప్రతి జిల్లాకు స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్**

**భారీ వర్షాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**(అక్షర విజేత, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా) :** రాష్ట్రంలో విస్తృతంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని జనజీవనానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా తక్షణ చర్యలు చేపట్టాలని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మరో ఐదు రోజులపాటు భారీ వర్షాలు కొనసాగుతాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ఎలాంటి పరిస్థితులనైనా ఎదురుకోవడానికి జిల్లా యంత్రాంగం పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలు, నూతన రెవెన్యూ చట్టం -2024 ముసాయిదా, ధరణి దరఖాస్తులు, ఎల్ఆర్ఎస్ తదితర అంశాలపై తెలంగాణ చీఫ్ సెక్రెటరీ శ్రీమతి శాంతి కుమారి జిల్లా కలెక్టర్లతో మంగళవారం నాడు ఖమ్మం జిల్లా కలెక్టరేట్ నుంచి మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఐదు రోజుల్లో వర్షాలను దృష్టిలో పెట్టుకుని స్థానిక పరిస్థితులను బట్టి విద్యా సంస్థలకు సెలవులు ప్రకటించే నిర్ణయాన్ని కలెక్టర్లు తీసుకోవాలని సూచించారు. 2.గత రాత్రి నుంచి గ్రేటర్ హైదరాబాద్, నిజామాబాద్ తదితర జిల్లాల్లో భారీ వర్షాలు కురిసినా వీలైనంత మేరకు ప్రజలకు ఇబ్బంది లేకుండా అధికారులు చర్యలు తీసుకోవడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. భారీ వర్షాల నేపథ్యంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో పరిస్థితిని గురించి మంత్రి కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. లోతట్టు ప్రాంతాలు, వరద ముప్పు ప్రాంతాలలో చేపట్టవలసిన రక్షణ చర్యల గురించి ఆదేశాలు జారీ చేశారు. ప్రధానంగా గ్రేటర్ హైదరాబాద్ లో మున్సిపల్, మెట్రో వాటర్ బోర్డు, ట్రాఫిక్ విభాగాలు సమన్వయంతో పని చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి. జిల్లా కలెక్టర్లు ఏ విధమైన ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా సంబంధిత ప్రభుత్వ విభాగాలతో కలిసి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. ప్రతి కలెక్టరేట్లలో కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఏ విధమైన సహాయం కావాలన్న సిఎస్ ను కాని నన్ను కాని ఏ సమయంలోనైనా సంప్రదించవచ్చని మంత్రి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకురాబోతున్న నూతన రెవెన్యూ చట్టం 2024 పై ప్రజల నుంచి విస్తృత స్థాయిలో ప్రజా అభిప్రాయ సేకరణ జరపాలని ఇందులో భాగంగా ఈ నెల 23, 24 తేదీల్లో ఆయా జిల్లాల్లో స్థానిక పరిస్థితులను బట్టి నూతన రెవెన్యూ చట్టం ముసాయిదాపై వివిధ రంగాల మేధావులతో వర్క్ షాప్ నిర్వహించాలని కలెక్టర్లను ఆదేశించారు. ధరణి సమస్యలపై గత ప్రభుత్వంలో వచ్చిన దరఖాస్తులతో పాటు ఇటీవల కాలంలో కొత్తగా వచ్చిన దరఖాస్తులను వచ్చే పదిరోజుల్లో పరిష్కరించాలని కలెక్టర్లను ఆదేశించారు. తిరస్కరించిన దరఖాస్తులకు సరైన కారణాలను తెలియజేయాలని సూచించారు. ముఖ్యంగా రంగారెడ్డి, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో దరఖాస్తుల పెండింగ్ అధికంగా ఉందని ఈ జిల్లాలపై ప్రధానంగా దృష్టి సారించాలని రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్ ను ఆదేశించారు.
లక్షలాది కుటుంబాలకు ప్రయోజనం చేకూర్చే లేఅవుట్ రెగ్యులరైజేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. నిబంధనల ప్రకారం మాత్రమే భూముల




క్రమబద్ధీకరణ జరగాలని ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా పకడ్బంధీగా చర్యలు తీసుకోవాలి. ఎల్ఆర్ఎస్ క్షేత్రస్థాయి తనిఖీల కోసం స్పెషల్ టీమ్ లతో పాటు హెల్ప్ డెస్క్ లను కూడా ఏర్పాటు చేసుకోవాలి. 3.మొత్తం ఎల్ఆర్ఎస్ ప్రక్రియను పర్యవేక్షించేందుకు ప్రతి జిల్లాకు స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ ను పర్యవేక్షణ అధికారిగా నియమించాలని సీఎస్ కి సూచించారు. ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న సమయంలో అవసరమైన మేరకు డాక్యుమెంట్లు ఇవ్వని పక్షంలో ఇప్పుడు తీసుకుని ఎల్ఆర్ఎస్ కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక ఆప్ లో అప్లోడ్ చేయాలన్నారు. ప్రతి జిల్లాలో పైలట్ ప్రాజెక్టు కింద మొదటి దశలో వంద ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిష్కరించాలని సూచించారు. ఇందులో ఎదురయ్యే మంచి చెడులను దృష్టిలో పెట్టుకుని భవిష్యత్తు కార్యాచరణను రూపొందించుకోవాలని అధికారులకు సూచించారు. గత ప్రభుత్వంలో 2020 లో ఎల్ఆర్ఎస్ కోసం దాదాపు 25 లక్షల దరఖాస్తులు వచ్చాయని గత నాలుగు సంవత్సరాలుగా ఈ దరఖాస్తులు ఎలాంటి పరిష్కారానికి నోచుకోలేదని దీన్ని దృష్టిలో పెట్టుకుని ఈ దరఖాస్తులను అత్యంత ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని కలెక్టర్లకు సూచించారు.
మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టురు గౌతం మాట్లాడుతూ నిన్నటి నుండి జిల్లాలో 5 సెం .మీ వర్షం కురిసిందని, జిల్లాయంత్రాంగం ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలుగకలుకండా అవసరమైన చర్యలు తీసుకున్నారన్నారు. జిహెచ్ఎంసి పరిధిలో 13 మున్సిపాలిటీలలో భారీ వర్షం పడిందని వర్షం నీరు ఎక్కడా నిలువకుండా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. నూతన రెవెన్యూ చట్టం -2024 ముసాయిదా, ధరణి దరఖాస్తులు, ఎల్ఆర్ఎస్ తదితర అంశాలపై విధులు నిర్వహించడానిక డిప్యూటేషన్ పై ఉన్న సిబ్బందిని జిల్లాలో విధులు నిర్వహించడానికి కేటాయించాలని కోరారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నుండి అదనపు కలెక్టర్లు విజయేందర్ రెడ్డి, రాధిక గుప్తా (ఎల్.బి), డిఆర్ఓ హరిప్రియ, పాల్గొన్నారు.

# విద్యుత్ ఆర్టిజన్ కార్మికులకు పైగ్రేడ్ ప్రమోషన్స్ ఇవ్వాలి

### ఎస్ఈ కి వినతిపత్రం అందజేసిన నాయకులు



**అక్షరవిజేత,పాపన్నపేట** విద్యుత్ ఆర్టిజన్ కార్మికులకు పైగ్రేడ్ ప్రమోషన్స్ ఇవ్వాలని కోరుతూ యూఈ ఈయూ (సిఐటియూ) గౌరవ అధ్యక్షులు ఏ.మహేందర్ రెడ్డి,మెదక్ జిల్లా అధ్యక్షులు ఎం.నర్సింలు,మెదక్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బి.చంద్రబానప్ప ల ఆధ్వర్యంలో నాయకులు మంగళవారం విద్యుత్ ఎస్ఈ జానకీరాంను ఆయన కార్యాలయంలోకలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టిజన్ కార్మికులకు స్టాండింగ్ ఆర్డర్ ప్రకారం 5 సంవత్సరాలు పూర్తయినప్పటికి పైగ్రేడ్ ప్రమోషన్స్, కన్వెర్షన్స్ ఇవ్వాలని,5సం. పూర్తయినప్పటికి ఇవ్వక పోవడం చాలా విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్నో సంవత్సరాలుగా టీఎస్ఎస్ పిడిసిఎల్, టిఎస్ఎన్ పిడిసిఎల్,ట్రాన్స్కో,జెన్కో సంస్థల్లో పని చేస్తున్న వారందరికీ కన్వెర్షర్ ఇవ్వాలని సంబంధిత సిఎండిలకు సైతం తమ యూనియన్ తరఫున వినతిపత్రాన్ని అందజేసినప్పటికి ప్రభుత్వం ఏలాంటి చర్యలు తీసుకోక పోవటం చాలా విడ్డూరంగా ఉందన్నారు.2016 డిసెంబర్ 6 తేదీ వరకు కాంట్రాక్టు కార్మికులుగా ఉన్న వారందరినీ ఆర్టిజన్స్ గా గుర్తించడానికి గడువు ప్రకటించారని, ఆగడువు ప్రకారం 23,667 మందిని ఆర్టిజన్స్ గా గుర్తించి ఆర్డర్లు ఇచ్చారని,ఈ 6 సం.కాలంలో కొంతమంది రిటైర్మెంట్ అయ్యారని, కొంతమంది విద్యుత్ ప్రమాదానికి గురై చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.మరికొందరు ఇతర ఉద్యోగాలకు వెళ్లగా,ఇక మిగిలింది 2023 డిసెంబర్ 31 నాటికి విద్యుత్ సంస్థ ఇచ్చిన లెక్కలప్రకారం19587 మంది మాత్రమే ఆర్టిజన్స్ గా మిగిలిపోయినందున, వారి వారి విద్యార్హతలను బట్టి కన్వెర్షన్స్ ఇవ్వాలని కోరారు.శాశ్వత ఉద్యోగులతో సమానంగా పనిచేస్తున్న ఆర్టిజన్స్ లకు మాత్రం పైగ్రేడ్ కు ప్రమోషన్ ఇవ్వటంలోగాని,కన్వెర్షన్స్ ఇవ్వటంలోగాని యాజమాన్యాలు నిర్లక్ష్య ధోరణిని అవలంభిస్తున్నాయని ఆరోపించారు.ఈనిర్లక్షాలకు వ్యతిరేకంగానే నేడు విద్యుత్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేపట్టిన్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికైనా యాజమాన్యాలు తమ మొండి వైఖరిని వీడి వెంటనే ప్రక్రియ ను ప్రారంభించాలని లేనిచో మరిన్ని పోరాటాలకు సిద్ధం కావాల్సి ఉంటుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆయా మండలాలకు చెందిన ఆర్టిజన్స్,తదితరులు పాల్గొన్నారు.

# దళితులపై దాడులు ఎందుకు ?

### 2) రక్షణ దళపతి దళితుల శిక్షణ కులపతి

### 3) పోలీసుల వర దళితుల దొర

సమాజంలో మహిళలు, మైనార్టీలపై దాడులు ఆగడం లేదు. రక్షించాల్సిన వారే శిక్షించాలని పేరుతో భక్షిస్తున్నారు. దేశంలో నాలుగేళ్ల క్రితం అథ్రాస్ ఘటన, అలాగే రాష్ట్రంలో మూడేళ్ల క్రితం నల్గొండ జిల్లాలో పోలీసులు హింసతో మరియమ్మ అప్ లాక్ అప్ డెత్ ఘటన. ఈ రెండు మరువక ముందే మళ్లీ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ లో సునీత అనే దళిత మహిళపై పోలీసుల దాస్తీకం తాజాగా వెలుగులోకి వచ్చింది. దళిత మహిళలపై దాడులు కట్టడి కావడం లేదు. దళిత మహిళలపై పోలీసుల అరాచక ఆటలు కొనసాగుతూనే ఉన్నాయి.

అయితే రంగారెడ్డి జిల్లా సార్ నగర్ లో దొంగతనం ఒప్పుకోవాలంటూ దళిత మహిళ సునీత పై పోలీసులు డిగ్రీ ప్రయోగించారు. అవమానంగా ప్రవర్తించారు. అంతేకాకుండా తమ కొడుకును, కుటుంబ సభ్యులను హింస పెట్టారు. ఇక్కడ విషయమేమిటంటే రెండు వారాల కిందటే దళిత మహిళ సునీతపై నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేశారు కానీ.. అరెస్టు చేయలేదు. సునీతను తీవ్రంగా గాయపరిచారు. ఆమెను ఆసుపత్రికి తీసుకెళ్లకుండా రహస్యంగా ఇంటి దగ్గరనే వదిలేశారు.

రక్షించాల్సిన పోలీసులే ఇలా దాడులు చేస్తుంటే సొసైటీలో మిగిలిన వాళ్ళు ఎందుకుఆగుతారు..?

ఆకతాయిలు మతోన్మాదులు కూడా పెట్రేగిపోతారు. గత సర్కార్లో మరియమ్మ ఘటనపై ప్రతిపక్షాలు దుమ్మెత్తి పోశాయి. అధికారంలోకి వస్తే దళితులు రక్షణ బాధ్యతను తామే తీసుకుంటామని కూడా చెప్పాయి. ఎన్నికల్లో హామీలు కూడా ఇచ్చాయి. ఇప్పటి ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం అంటూ దళితులపై దాడులు జరగవు అని హామీ కూడా ఇచ్చారు. ప్రభుత్వం ఏర్పడి ఎనిమిది నెలలు లోనే పోలీసులు తన ప్రతాపాన్ని చూపించారు. పార్టీలు మారాయి, ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ... దళితులపై దాడులు మాత్రం కొనసాగుతూనే ఉన్నాయి. దళితులు, మైనార్టీలు, ఇతర మహిళలపై దాడులు జరుగుతున్నాయి అనడానికి దళిత మహిళ సునీత ఘటన కు ఇంతకంటే నిదర్శనం ఏంటి..?

దళితుల రక్షణకు తెచ్చిన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాలు అమలు చేయడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయి కాబట్టే... దళితులపై రోజురోజుకు దాడులు పెరిగిపోతున్నాయని రాజ్యాంగ నిపుణులు అంటున్నారు. దాడి చేసిన వారిపై కేసులు పెట్టి విచారణ చేయడం లేదు. ప్రజా సంఘాల పోరాడుతున్న శిక్షలు వేయకుండా కాలయాపన చేస్తున్నారు. కొందరైతే శిక్షలు పడకుండా తప్పించుకుంటున్నారు. కులం, బలం, ధనంతో తాము ఏమి చేసినా చెల్లి పోతుంది అనే ధైర్యాన్ని కొనసాగిస్తున్నారు. అసలు హంతకులను నిర్దోషులుగా వదిలేస్తున్నారని మేధావులు మండిపడుతున్నారు. దీనికి అధికార ఆదిపత్య ధోరణి కూడా కారణంగా కనిపిస్తోందని వాపోతున్నారు.

ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు అధికారులపై తీసుకున్న చర్యలు బాధితులకు సంతృప్తి కలిగించడం లేదు. ఎందుకంటే అంతకుముందు పలు కేసుల్లో అధికారులను సస్పెండ్ మాత్రమే చేస్తున్నారు. కానీ మళ్ళీ ఘటనలు పునరావృతం అవుతున్నాయి. అధికారులపై చర్యలు తాత్కాలిక ఉపశమనాలు మాత్రమే అవుతున్నాయి. దాడులు ఆగడం లేదు. ఇది కేవలం రాష్ట్రంలోనే కాదు దేశంలోనూ ఇదే పరిస్థితి రిపీట్ అవుతోంది. ప్రస్తుతం ఉన్న బిజెపి ప్రభుత్వం అంటే కులం, మతం, హిందుత్వానికి ప్రాధాన్యత పార్టీ అని అందరికీ తెలిసిందే. అయితే బీజేపీ ప్రాంత రాష్ట్రాల్లో కూడా ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయి. పాలకుల అండదండలు చూసుకొని దళితులు, మైనార్టీలపై పోలీసులు విరుచుకుపడుతున్నారు. అధికారిక లెక్కల ప్రకారం... దేశంలో సంవత్సరానికి 70 వేలు ఇలాంటి కేసులు నమోదవుతున్నాయి అంటే... పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవాలి.

దళితులు, మైనారిటీలు, అణగారిక వర్గాలపై దాడులను నిర్మాలించాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉంది. షాద్ నగర్ ఘటనపై పోలీసులను సస్పెండ్ చేసి చేతులు దులుపుకో కుండా కఠిన చర్యలు తీసుకోవాలి. ఇలాంటి ప్రవర్తనలు ప్రదర్శించకుండా చట్టాలను ప్రతిష్టంగా అమలు చేసేలా చూడాలి. అంటరానితనం, లింగ వివక్షతపై ప్రజల్లో విస్తృత ప్రచారం చేసి.. అవగాహన కల్పించాలి. ఇలా చేస్తే కొంతమేరకు దళితులు, మైనారిటీలపై దాడులు ఆగే పరిస్థితిని చూడగలుగుతాం.



పట్ట. హరనాథ్

# గొట్టిముక్కులలో వర్షానికి కూలిన పెంకుటిల్లు



**అక్షర విజేత,పెద్ద శంకరంపేట్ :** పెద్ద శంకరంపేట్ గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పెద్ద శంకరంపేట మండల పరిధిలోని గొట్టిముక్కుల గ్రామంలో అలిగే కిష్టమ్మకు చెందిన పెంకుటిల్లు సోమవారం రాత్రి వర్షానికి కూలిపోయింది. ప్రస్తుతం వారికి నివాసం ఉండడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.. కిష్టమ్మ కుటుంబ సభ్యులు కూలి పనులు చేస్తూ జీవనోపాధి కొనసాగిస్తున్నారు.. వర్షానికి ఇల్లు కూలిపోవడంతో వారికి ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# అంజన్న సేవలో రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్



**అక్షర విజేత మల్యాల కొండగట్టు** తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మల్యాల మండలం ముత్యంపేట గ్రామం లోని శ్రీ కొండగట్టు ఆంజనేయస్వామిని మంగళవారం తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ అధికారులు అర్చకులు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి,ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువాకు సత్కరించి స్వామివారి ప్రసాదాన్ని అందజేసి ఆశీర్వదించారు .కార్యక్రమంలో ఈవో రామకృష్ణారావు,ప్రధాన అర్చకులు జితేందర్,ఉప ప్రధానార్చకులు చిరంజీవి, అర్చకులు,వేద పండితులు,మండల కాంగ్రెస్ నాయకులు ఆదిరెడ్డి,లక్ష్మారెడ్డి,రామలింగారెడ్డి, ముఖ్య నాయకులు ఆలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.





# సూర్యగిరి ఎల్లమ్మ తల్లి బోనాల కళ్యాణ మహోత్సవం

### ముఖ్యఅతిథిగా మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

**అక్షర విజేత మహేశ్వరం** మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని రావిరాల సూరం గుట్ట శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ తల్లి బోనాల మరియు కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు. సబితా ఇంద్రారెడ్డి, వారికి పూర్ణకుంభంతో స్వాగతం





పలికిన వేదపండితులు అలయకమిటి సభ్యులు,దేవాలయ చైర్మన్ మరియు కమిటీ సభ్యులు సబితా ఇంద్రారెడ్డి కి అమ్మవారి ప్రసాదాలు ఇచ్చి శాలువతో సక్తరించారు. వారు మాట్లాడుతూ :- ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలి, వర్షాలు సమృద్ధిగా కురిచి పాడిపంటలతో చల్లాగా చడాలని అన్నారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,నాయకులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు భక్తులు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీ పై సూచనలు



అక్షర విజేత మల్యాల కొండగట్టు మల్యాల మండల కేంద్రంలోని బ్లాక్ ఆఫీస్ వద్ద గల రైతు వేదికలో మంగళవారం నిర్వహించిన రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సెక్రెటరీ రఘునందన్ రావు,అగ్రికల్చర్ డైరెక్టర్ గోపి రైతు ఋణ మాఫీ గురించి రైతులకు పలు సూచనలు చేశారు.మండల వ్యవసాయ అధికారులు రైతుల నుంచి వచ్చిన గ్రీవెన్స్ లను ఎప్పటికప్పుడు తీసుకోవాలని చెప్పారు.ఋణ మాఫీ యాప్ రాగానే రైతు సమాచారాన్ని పొందుపరచటం జరుగుతుందని తెలిపారు.2 లక్షల నుంచి పైన ఉన్న రైతులకు దఫల వారీగా సమాచారం ఇస్తు మాఫీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బి వాణి, మండల వ్యసాయాధికారి కే చంద్ర దీపక్,ఏఈఓలు కారుణ్య,మంజుల,శ్రీనివాస్ రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండవ విడత ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ మెంబర్ యమ్మాజీ వసంత, ఐకేపి సీసీలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఏకరూప దుస్తులను విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐకెపి వివో లు, సిఏలు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# గద్వాల ఎస్పీని కలిసిన విలేకరులు

అక్షర విజేత గద్వాల బ్యూరో జాతీయ దినపత్రిక అక్షర విజేత గద్వాల న్యూస్ రిపోర్టర్ బ్యూరో ఇంచార్జ్ వినోద్ కుమార్ మండల రిపోర్టర్స్ సతీష్ అంజన్ భాష వెంకన్న నాయుడు మండల రిపోర్టర్స్ పాల్గొనడం జరిగింది నూతనంగా గద్వాల జిల్లాకు వచ్చిన ప్రింట్ న్యూస్ పేపర్ ను ఎస్పీ కి పరిచయం చేసి వాటిలో వచ్చినటువంటి న్యూస్లను అభ్యాసం చేసి ఎస్పి కి గద్వాల్ లో ఉన్నటువంటి ప్రజలు ఇబ్బందులు పడుతున్నటువంటి ప్రతి సమస్యని పేపర్లో వేసి ప్రజల పక్షాన మేలుకొచ్చేలా ఉంటామని ప్రతి మండల రిపోర్టర్ వచ్చి జిల్లా ఇన్చార్జి వినోద్ తో కలిసి ఎస్పీ కి చేతిలో మీదగా పేపర్ను ఆవిష్కరించడం జరిగింది అలాగే టౌన్ ఎస్ఐ ని కలిసి ఆయనకు కూడా పేపర్ చూయించి అక్షర విజేత జాతీయ దినపత్రిక కదా అని అడిగి వాటిలోని వార్తలను అన్ని చదివి ఇలాగే మంచి మంచి వార్తలు రాయాలి అని చెప్పి పేపర్ ను ఆవిష్కరించారు.



# ట్రాఫిక్ నిబంధనలు పాటించండి

–భీంగల్ సీఐ నవీన్



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ జాతీయ రహదారి పాలెం క్రాస్ రోడ్ వద్ద మంగళవారం ద్విచక్ర, కార్లు, ఆటో డ్రైవర్లు, టాక్సీ డ్రైవర్లు, వ్యాపారస్తులతో ట్రాఫిక్ నిబంధనలపై భీంగల్ సీఐ నవీన్ వాహనదారులకు అవగాహన కల్పించారు. కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలు వాహనదారులు క్షేమంగా ఇంటికి చేరుకునే విధంగా, నూతల కఠినాతి కఠినమైన చట్టాలను అమలు చేస్తుందని, ప్రతి వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి, ప్రయాణం చేసి క్షేమంగా ఇంటికి చేరుకోవాలని సూచించారు. వాహనదారులు ప్రతి వాహనానికి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని, ఇన్సూరెన్స్, వాహన కాగితాలను, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, లైసెన్సులు కలిగి ఉండాలని, కారులలో వెళ్లే డ్రైవర్ లుగాని, వాహనయజమానులు సీట్ బెల్టు తప్పనిసరిగా ధరించి, లైసెన్సు, సరైన కాగితాలు రిజిస్ట్రేషన్, అన్ని ట్రాఫిక్ నిబంధనలు కలిగి ఉండి, వాహనం సైతం అతివేగంగా వెళ్లకుండా, జాగ్రత్తగా నడుపుతూ క్షేమంగా ఇంటికి చేరుకోవాలని ఆయన సూచించారు. ప్రమాదాలకు గురై, కుటుంబ సభ్యులకు నష్టం వాటిల్లకుండా, వాహనాలు నడపాలన్నారు. మైనర్లు వాహనాలు నడపవద్దని, వయసు నిండని వారికి వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, లేనియెడల ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే, భారీగా జరిమానాలు విధించబడతాయని, అంతేకాకుండా వాహనాలు సైతం సీజ్ చేస్తే పరిస్థితి తీసుకు రాకూడదని, వాహనదారులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎస్సై హెడ్ కానిస్టేబుళు ,, కానిస్టేబుళ్లు, హోంగార్డులు, వాహనదారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

– బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్



అక్షర విజేత, మోర్తాడ్ : రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ అన్నారు. మంగళవారం మోర్తాడ్ మండల కేంద్రంలోని ప్రజా నిలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుణమాఫీ ప్రక్రియ పూర్తికాకుండానే మూడో విడత రుణమాఫీ రాకముందే రుణమాఫీ కాలేదని ధర్నా చేస్తున్నట్లు వేముల ప్రశాంత్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ ప్రకటించడం పట్ల ప్రజలు నవ్వుకుంటున్నారని అన్నారు. వారి దొంగ ధర్నాలను ప్రజలు పట్టించుకోరని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకుని రుణమాఫీ ప్రక్రియను మొదలు పెట్టారని రుణమాఫీ ప్రక్రియ పూర్తిగా జరగకముందే ధర్నాల పేరుతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. సోమవారం రుణమాఫీ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న చాలామంది టిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు లక్షల రూపాయల రుణమాఫీ జరిగిందని ప్రశాంత్ రెడ్డి రుణమాఫీ జరిగిందా లేదా అని అడిగితే చేతులు అడ్డంగా ఊపారని వారి మనస్సాక్షిగా రుణమాఫీ జరిగిందో లేదో గుండెల మీద చేయి వేసుకొని ఆలోచించుకోవాలని తెలిపారు. ప్రభుత్వం రైతు రుణమాఫీకి 31 వేల కోట్ల రూపాయలను కేటాయించిందని ఇప్పటికీ 18,500 కోట్ల రూపాయలు మాత్రమే రుణమాఫీ జరిగిందని మరో 12,5000 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ జరగాల్సిన అవసరం ఉందని అన్నారు. రుణమాఫీ ప్రక్రియ ఇప్పుడు మధ్య దశలో ఉందని పూర్తి రుణమాఫీ జరగడానికి ప్రభుత్వం వ్యవసాయ శాఖ అధికారులకు కుటుంబాలను గుర్తించే పనిని అప్పజెప్పిందని తప్పకుండా ప్రతి కుటుంబానికి రెండు లక్షల రూపాయల రుణం మాఫీ అవుతుందని ఆయన తెలిపారు. బ్యాంకు టెక్నికల్ సమస్యల వల్ల కొంతమందికి రుణమాఫీ కాలేదని అలాగే రేషన్ కార్డు లేకపోవడం వల్ల తెలంగాణ రాష్ట్రంలో ఆరు లక్షల 50 వేల కుటుంబాలకు రుణమాఫీ జరగలేదని ఇప్పుడు ఈ సమస్యలను పరిష్కరించి కుటుంబాలను గుర్తించి టెక్నికల్ సమస్యలను సవరించి రుణమాఫీ చేసే బాధ్యత ప్రభుత్వాన్నిదని రైతులు ఎవరు అధైర్య పడద్దని దొంగ ధర్నాలకు వెళ్ళవద్దని ఆయన సూచించారు. గత ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మరియు పొట్టకూటి కోసం గల్ఫ్ వెళ్లిన వారికి రేషన్ కార్డులను దూరం చేసి పాపం చేసిందని ఇప్పుడు వారికి రుణమాఫీ రాలేదని వారే నోరు పెట్టుకుని అరుస్తున్నారని రేషన్ కార్డులు ఇవ్వని ప్రశాంత్ రెడ్డి అప్పటి ప్రభుత్వంపై ప్రజలు విరుచుకుపడాలని ఆయన తెలిపారు. దొడ్డిదారిన గత ప్రభుత్వంలో టిఆర్ఎస్ కార్యకర్తలు రేషన్ కార్డులు జారీ చేయించుకున్నారని అసలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలకే రేషన్ కార్డులు లేవని ఎప్పుడు రుణమాఫీ జరిగిందంతా ధర్నా పేరుతో రోడ్డు మీద కూర్చున్న టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు జరిగిందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం నలభై లక్షల ఖాతాలకు తప్పకుండా 31 వేల కోట్ల రుణాన్ని మాఫీ చేస్తుందని అన్నారు. ప్రశాంత్ రెడ్డి రైతు వ్యతిరేకి అని పదేళ్ల ఏలుబడిలో ఆయన బాల్కొండ నియోజకవర్గ రైతులకు చేసిందేమీ లేదని రివర్స్ పంపిన పేరుతో వందల కోట్ల రూపాయల కమిషన్లు తిని ఎన్నికల్లో కోట్ల రూపాయలను ఖర్చుపెట్టి గెలిచి ఏదో సాధించాలని భ్రమ పడుతున్నారని ప్రజలకు ఆయన గెలుపు నచ్చడం లేదని అన్నారు. భీంగల్, వేల్పూర్ మండల రైతులకు ప్రశాంత్ రెడ్డి నీరు అందించక తీవ్ర అన్యాయం చేశారని ఆయన అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం వారి సమస్యను తీర్చే ప్రయత్నం చేస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్ల రైతులకు అభిమానం ఉందని ఆయన పట్ల అంచెంచలమైన విశ్వాసం ఉందని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వమని ప్రతి రైతును కాపాడుకునే బాధ్యత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్నిదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటీసీలు,మాజీ మున్సిపల్ చైర్మన్, సొసైటీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, యువజన సంఘాల అధ్యక్షులు, మైనారిటీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందజేసిన కాంగ్రెస్ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం మెండోరా మండలంలోని ఎల్కటూర్ గ్రామానికి చెందిన అతి నిరుపేద కుటుంబానికి చెందిన భాగ్యలక్ష్మి కూతురు వివాహం నిశ్చయమైంది. తల్లి భాగ్యలక్ష్మి తన కూతురు వివాహం నిశ్చయమైనప్పటికీ, వివాహం జరిపించేందుకు నానా తంటాలు పడుతూ ఎందరో అప్పు అడుగుతున్నప్పటికీ, అప్పు దొరకడం లేదు, ఈ విషయం గ్రామ కాంగ్రెస్ నాయకుల ద్వారా తెలుసుకున్న బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్ కాంగ్రెస్ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి, వెంటనే స్పందించి ఎల్కటూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సోం రవి, సోం రాజేందర్, సతీష్, శ్రీనివాస్, రంజిత్, కిట్టయ్య ,సురేష్ ,సలీం, రాజ్ మహమ్మద్ మైపాల్, సుమన్, ద్వారా ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి లక్ష రూపాయలు కాంగ్రెస్ నాయకులకు అందించి, కాంగ్రెస్ నాయకుల ద్వారా వివాహం నిశ్చయమైన వెల్కటూర్ గ్రామవాసి భాగ్యలక్ష్మికి అందజేశారు. ఈ సందర్భంగా తన కూతురు వివాహానికి ఎలాంటి అడ్డంకులు కలగకుండా ఆర్థిక సాయం చేసిన బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్ కాంగ్రెస్ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డికి, జీవితాంతం రుణపడి ఉంటామని భాగ్యలక్ష్మి కాంగ్రెస్ నాయకుల కు విన్నవించడం జరిగింది. అంతేకాకుండా తాము పేద కుటుంబానికి చెందిన వారమని, వివాహానికి సైతం ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి వచ్చేలా చూడాలని గ్రామ కాంగ్రెస్ నాయకులకు భాగ్యలక్ష్మి విన్నవించారు.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# రైతులను మోసం చేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదే




**అక్షర విజేత, మోర్తాడ్ :** పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో రైతులను నిట్ట నిలువుగా ముంచి, తప్పుడు హామీలు ఇచ్చి, విడతల వారీగా 25,000, 75000, చివరకు లక్ష రూపాయల రుణమాఫీ, నాలుగేళ్లు గడిపి అందించి, మళ్లీ రెండవ ఎలక్షన్లో జరిగిన ఎన్నికల్లో లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని బి.ఆర్. ఎస్. సీఎం కేసీఆర్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో తూతూ మంత్రంగా 25000, 50,000 అంటూ రుణమాఫీ చేసి రైతులను నట్టింట ముచ్చిన ఘనత బిఆర్ఎస్ పార్టీది కాదా అని బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డిని టి. పి.సి.సి. ప్రజా ప్రతినిధి భాస వేణుగోపాల్ యాదవ్ ప్రశ్నించారు. విలేకరుల సమావేశంలో కమ్మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కమ్మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వరి పంట సాగు చేసిన రైతులకు గిట్టుబాటు ధర కల్పించకుండా రైతులను మోసం చేసింది మాజీ సీఎం కేసీఆర్ కాదా అని, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డికి భాష వేణుగోపాల్ యాదవ్ ఎద్దేవా చేశారు. కె.సి.ఆర్. పాలనలో 1200 మంది రైతు ఆత్మహత్యలు ఎందుకు చేస్తున్నారో, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డికి తెలియదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావడం, వచ్చిన వెంటనే దేశంలో ఎక్కడా లేనివిధంగా, రెండు లక్షల రూపాయల రుణమాఫీని మూడు విడతల్లో అందించడం జరిగిందన్నారు. తెరాస పాలనలో దుబాయ్ కి వెళ్లిన, మృతి చెందిన, వారి వివరాలను రేషన్ కార్డుల నుండి తొలగించడం, వల్ల ఈరోజు రెండు లక్షల రుణమాఫీకి అడ్డంకులుగా మారాయి అన్నారు. బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి రెండు లక్షల రుణమాఫీ అందలేదంటూ, రైతుల పేరట ధర్నాలు, రాస్తారోకోలు చేస్తే ప్రజలు, ముఖ్యంగా రైతులు నమ్మే పరిస్థితి లో లేరని ఆయన అన్నారు. సీ.ఎం. రేవంత్ రెడ్డి ఇచ్చిన ఆమె మేరకు, పూర్తి స్థాయిలో రెండు లక్షల రుణమాఫీ అందిస్తున్నారని, ఒకవేళ రుణమాఫీ అందని రైతుల కు లోపాలను సరిదిద్ది, అందించేలా వ్యవసాయ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేయడమే కాకుండా, త్వరితగతిన లోపాలను సరిదిద్దు బ్యాంక్ అధికారులతో మాట్లాడి ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల రుణమాఫీ అందించేలా చూడాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న సంక్షేమ పథకాల అమలు ను జీర్ణించుకొనినీ బిఆర్ఎస్ మాజీ సీఎం కేసీఆర్, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు తమ పట్టును కోల్పోతున్నమని, రైతు రుణమాఫీతో రైతులను మోసం చేసేందుకు మళ్లీ రుణమాఫీతో ధర్నాలు, రాస్తారోకోలు, నిరసన కార్యక్రమాలు మొదలెట్టారని, రాష్ట్ర రైతాంగం బిఆర్ఎస్ పార్టీ నేతలు, నాయకులు గానీ, ఎన్ని డ్రామాలు ఆడిన రైతులు నమ్మరని, తప్పులను సరిదిద్ది ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల రుణమాఫీ అందించేందుకు సీఎం రేవంత్ రెడ్డి కంకణం కట్టుకొని అందిస్తున్నారు. మరోసారి రైతులను మోసం చేయాలని బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు మోసపూరిత నాటకాలు ఆడితే రైతులే తగిన గుణపాఠం చెప్తారని ఆయన హెచ్చరించారు.నాయకుని అధికారులకు అందించాలే అందరిని వారికి, రైతులలేదన్నారు వేణుగోపాల్వేముల ప్రశాంత్ రెడ్డికి మోసం చేసిందిఉరి అన్న కేసీఆర్ 1200 పైగా రైతుల ఆత్మహత్యలకు కారకుడు ఈరోజు కమ్మర్పల్లి మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఏం మొహం పెట్టు పెట్టుకొని ధర్నాలు అంటూ రైతులను తప్పుదారి పట్టిస్తున్న మిమ్మలని మీ పార్టీని రైతాంగం నమ్మే పరిస్థితుల్లో రైతులు లేరని ఆయన అన్నారు. రైతాంగ సంక్షేమానికి కృషి చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటివరకు 37,848 లక్షల కు పైగా రైతులకు రైతు రుణమాఫీ చేశారన్నారు. రైతు రుణమాఫీ కోసం మొత్తము 31వేల కోట్లు కాంగ్రెస్ ప్రభుత్వం నిదులు కేటాయించిందని,విడతల వారీగా క్రాఫ్ లోన్ తీసుకున్న ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షలు మాఫీ అయ్యి తీరుతుంది అన్నారు. ఈ ఖరీఫ్ లో ఇచ్చిన మాట ప్రకారం క్వింటాల్ కు 500 ల బొనస్ కూడా ఇవ్వబోతున్నట్లు స్పష్టంగా ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారన్నారు.ఒకపక్క ప్రభుత్వం రుణమాఫీ, ఒక ప్రణాళిక ప్రకారం మాఫీ చేస్తూ పోతుంటే మరోపక్క రైతులకు ఉచిత రుణమాఫీ జరగట్లేదు రైతులను మోసం చేస్తున్నారంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడము సిగ్గుచేటు అని అన్నారు. సాంకేతికంగా ఉన్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించి ప్రతి ఒక్కరికి రైతు రుణమాఫీ అందిస్తుందన్నారు. టిఆర్ఎస్ పార్టీ నాయకుల తప్పుడు మాటలు విని రైతులు మోసపోవద్దని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పడిగేలా ప్రవీణ్, డీసీసీ కార్యదర్శి తక్కురి దేవేందర్, మండల కార్యదర్శి గోపీడీ లింగారెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు సుంకేట భూచ్చన్న, పాలేపు నర్సయ్య, వేముల గంగారెడ్డి, సింగి రెడ్డి శేఖర్, భూచ్చిమల్లయ్య, కొమ్ముల రవీందర్, పూజారి శేఖర్, ఏనుగు మనోహర్, పెద్ది సృజన్ గణేష్, అజార్, మణికంత, మారయ్య, పలువురు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయకుండా

# కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసింది

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి**

**అక్షర విజేత: చిగురుమామిడి** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రం లోని రైతు వేదిక ఎదుట రైతులతో కలిసి బీజేపీ నాయకులు ధర్నా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రామ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూతెలంగాణ రైతాంగానికి ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ పార్టి ఎన్నికల మేనిఫెస్టో లో చెప్పి మాట తప్పిందని,కొద్ది మందికి మాత్రమే రుణమాఫీ చేసి చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తుందన్నారు.రైతుల ఓట్ల కోసం రుణమాఫీ హామీ ఇచ్చి నిబంధనల పేరుతో అనర్హులను చేసి రైతులకు దగా చేస్తుందని,ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ ఎలాంటి షరతులు లేకుండా వర్తింప చేయాలని అన్నారు.రేషన్ పేరుతో ఐటీ పేరుతో ఉద్యోగస్తుల పేరుతో,భార్యభర్తను వేరు చేసి తలా లక్ష ఇలాంటి షరతులతో రైతులను పథకానికి దూరంగా ఉంచేందుకు ప్రయత్నిస్తుందని అదే జరిగితే భారతీయ జనతా పార్టీ రైతుల కోసం బీజేపీ పోరాటం చేస్తుందన్నారు అందరికీ రెండు లక్షలూ స్కీమ్ వర్తించే వరకు విశ్రమించేది లేదన్నారు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పే లెక్కల ప్రకారం మొత్తం రాష్ట్రవ్యాప్తంగా 47 లక్షల పైగా రైతులకు రుణమాఫీ చేయాల్సి ఉండగా ఇప్పటివరకు 22 లక్షల మందికి మాత్రమే 17934 కోట్ల రూపాయలు మాఫీ చేయడం జరిగిందనీ. మిగతా రైతులందరికీ రుణమాఫీ కాలేదన్నారు. అసలు రైతుబంధు ఇవ్వాల్సిన ప్రభుత్వం రైతుబంధు పైసలను రుణమాఫీకి వాడుకొని రైతులను మరోపక్క మోసం చేసిందన్నారు ఇప్పటికైనా రెండు లక్షల రూపాయల రుణమాఫీ కి ఎవరైతే అర్హులు ఉన్నారో వాళ్ళందరికీ ఎలాంటి షరతులు లేకుండా తక్షణమే రుణమాఫీ చేయాలని భారతీయ జనతా పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నమన్నరు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పైడిపల్లి శ్రీనివాస్ ,జిల్లా అధికార ప్రతినిధి పొన్నం శ్రీనివాస్, మాజీ మండల అధ్యక్షులు అచ్చ రవీందర్,ఉపాధ్యక్షులు కంది శంకర్,పడాల శ్రీనివాస్,విశ్వకర్మ సెల్ మండల కన్వీనర్ సదాచారి, కార్యదర్శి కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గందే చిరంజీవి, గంద్రోత్ రామన్న,బూత్ అధ్యక్షులు,కరుణాకర్ ,రమేష్,రవీందర్,శేఖర్,సునీల్,సాగర్ రెడ్డి, రాజయ్య,నాయకులు రామ్ రెడ్డి,పిచూ రాజీ రెడ్డి,కొత్త రాజు,చంద్రరెడ్డి,శ్రీకాంత్,వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.



## సిఎం సహాయక చెక్కులు అందజేత

**అక్షర విజేత వడ్డేపల్లి** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని వడ్డేపల్లి మండల పరిధిలో వివిధ గ్రామాలకు చెందిన 19 మంది లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ ద్వారా 4,93,500/- రూపాయల చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.



## ప్రభుత్వ సహాయ న్యాయవాదిగా మహిళా న్యాయవాది



**అక్షర విజేత, మోర్తాడ్ :** భీంగల్ గ్రామానికి చెందిన గాడి రాజేశ్వర్ రావు కుమార్తె ప్రముఖ మహిళ న్యాయవాది గాడి శాలిని శశిధర్ రావు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సహాయ న్యాయవాదిగా నియమితులు కావడం పట్ల భీంగల్ పట్టణ కేంద్రంలో, మండలంలో సర్వత్ర హర్షం వ్యక్తం చేస్తున్నారు. భీంగల్ గ్రామానికి చెందిన గాడి రాజేశ్వర్ కుమార్తె గాడి శాలిని శశిధర్ రావు, భీంగల్లో పుట్టి పెరిగి, ఎంబీఏ, ఎల్.ఎల్.బి, ఎల్ఎల్ఎం లలో ఉస్మానియా యూనివర్సిటీ యందు పట్టభద్రులుగా పొందారని స్థానికులు తెలిపారు. పట్టబద్రులుగా పొంది గత పది సంవత్సరాలుగా న్యాయవృత్తిలో హరినాథ్ వద్ద, ప్రస్తుత ఏపీ లో ఉన్నత న్యాస్థాన న్యాయమూర్తి వద్ద, ప్రస్తుత సీనియర్ కౌన్సిల్ ఎం.సురేందర్ వద్ద, సీనియర్ న్యాయవాది మాదిరాజు శ్రీనివాస్ వద్ద న్యాయవృత్తి సర్వీస్ పొంది, అన్ని రంగాలలో నైపుణ్యం చెంది ప్రతిభ కనబరచారని భీంగల్ స్థానికులు, మండల వాసులు ఆనందోత్సవాల మధ్య వ్యక్తం చేశారు. న్యాయవాదిగా రాణించి, కార్పొరేట్, ఫ్యామిలీ, బ్యాంకింగ్ లా వంటి పలు రంగాలలో భీంగల్ గ్రామానికి చెందిన ప్రముఖ న్యాయవాది గాడి శాలిని శశిధర్ రావు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సహాయ సలహా దారులుగా నియమకం కావడం పట్ల తెలంగాణకే సేవలు చేసే భాగ్యం లభించడమే కాకుండా, భీంగల్ పట్టణానికి కీర్తి ప్రతిష్టలు తీసి వచ్చారని స్థానికులు పేర్కొంటున్నారు.

## అప్పుల బాధతో వివాహిత ఆత్మహత్య

**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గంలో మండలంలోని ఎల్కటూరు గ్రామంలో ఒక మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన గ్రామంలో విషాదం నెలకొంది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి. రెండుర మండలంలోని ఎల్కటుర్ గ్రామంలో ఆరెపల్లి భూమేశ్వర్ భార్య లత తన ఇంట్లో ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుందని స్థానికులు పేర్కొన్నారు. అప్పు సప్పుచేసి ఇల్లు కట్టుకున్నారని, ఇంటి నిర్మాణం అప్పులు తీర్చేందుకు మృతురాలి భర్త ఆరేపల్లిభూమేశ్వర్ జీవనోపాధి నిమిత్తం విదేశాలకు వెళ్లారు. విదేశాలకు వెళ్ళినప్పటికీ అక్కడ పని దొరకకపోవడంతో, చేసిన అప్పులు ఎలా తీర్చేది అనే బాధతో ఆరెపల్లి భూమేష్ భార్య లత ఇంట్లో ఫ్యాన్ ఉరివేసుకొని అప్పుల బాధ తాళలేక మృతి చెందినట్లు తెలిసింది. మృతురాలికి కూతురు ఒక కుమారుడు కలిగి ఉన్నారు. స్థానికుల సమాచారం మేరకు ఎస్సై, నారాయణ సంఘటనస్థలికి చేరుకుని, పూర్తిస్థాయి దర్యాప్తు చేపట్టారు.

## ఐజ మండల ఎస్సై ను కలిసిన మండల రిపోర్టర్లు

**అక్షర విజేత అయిజ** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండలంలోని మండల పోలీస్ స్టేషన్లో ఎస్సైని కలిసిన ఐజ మండల్ రిపోర్టర్ గట్టు మండల రిపోర్టర్ సతీష్ నరేష్ కలిసి పేపర్ను చూపించి వార్తలను చూపించి ఈ విధంగా మన పేపర్లో ప్రజల పక్షాన సమస్యలపై వార్తలను రాసి ఈ విధంగా జాతీయ దినపత్రిక అక్షర విజేత పత్రికను ఆయనకు పరిచయం చేయడం జరిగింది.



అక్షర విజేత

## అక్షర విజేతకు ఐదవ వార్షికోత్సవ శుభాకాంక్షలు





**అక్షర విజేత,చొప్పదండి:** చొప్పదండి పట్టణంలో మంగళవారం రోజున తెలుగు జాతీయ దినపత్రిక అయిన అక్షర విజేత ఐదవ వార్షికోత్సవం సందర్భంగా పలువురు ప్రముఖులు అక్షర విజేత పత్రిక కు మరియు చైర్మన్ చీఫ్ ఎడిటర్ అయిన అనిల్ కుమార్ లకు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ నవీన్ కుమార్ ఎంపీడీవో



వేణుగోపాలరావు లు మరియు డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మాకర్ రెడ్డి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ముధం తిరుపతి గౌడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ వైస్ చైర్మన్ రాజేందర్ కౌన్సిలర్ గౌడ సంఘం అధ్యక్షులు పెరుమాళ్ళ గంగయ్య గౌడ్ మునిగాల చందు కనుముల్ల శేఖర్ అఖిల్ రాజన్నల తిరుపతి తదితరులు పాల్గొన్నారు

## రైతుల అరెస్టులను ఖండించిన మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి

**అక్షరవిజేత,పాపన్నపేట** రాష్ట్రవ్యాప్తంగా అనేక జిల్లాల్లో రుణమాఫీ కాలేదంటు శాంతియుతంగా నిరసన తెలుపుతున్న రైతులను పోలీసుల అక్రమ అరెస్టులను మెదక్ మాజీ ఎమ్మెల్యే పి శశిధర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వం రైతుల పై అప్రజాస్వామికంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. రుణమాఫి కానీ రైతులు కలెక్టర్ ఆఫీసుల చుట్టూ,వ్యవసాయ అధికారుల చుట్టూ, బ్యాంకుల చుట్టూ తిరుగుతూ కాళ్లు అరిగేలా విసిగి వేసారి పోతున్నారన్నారు. ఎం చేయాలో తెలియకనే రోడ్డు పై ఆందోళన చేస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేలా ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు. అన్ని జిల్లాల్లోనూ ఇదే పరిస్థితి కనిపిస్తుందన్నారు. ఈ సమస్యకు పరిష్కారం చూపకుండా పోలీసులను పురమాయించి అనగదొక్కే ప్రయత్నం చేయడం చాలా దుర్మార్గమైన చర్య అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతులందరికీ తమ ఎన్నికల మ్యానిఫెస్టోలో పొందుపరిచిన విధంగా రెండు లక్షలు వరకు రుణమాఫీ చేస్తానని చెప్పడం జరిగిందో, దాన్ని తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదీకాక రుణమాఫి చేయకుండానే పూర్తయిందని ఆనేక మంది మంత్రులు ప్రకటన చేయడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. ఆందోళనకు దిగిన రైతుల పై కేసులు నమోదయ్యాయి వాటిని తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అన్ని జిల్లాల్లోనూ రైతుల రుణమాఫి కానీ వారిని గుర్తించి రెండు లక్షల రూపాయలకు వరకు రుణమాఫీ చెయ్యాలని ప్రభుత్వాన్ని శశిధర్ రెడ్డి డిమాండ్ చేశారు.

## రుణమాఫీపై దరఖాస్తుల స్వీకరణకు

# నోడల్ అధికారుల నియామకం

**-జిల్లా వ్యవసాయ అధికారి వాజిద్ హుస్సేన్**

**అక్షర విజేత, నిజామాబాద్ సిటీ :** పంట రుణాల మాఫీకి సంబంధించి రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించేందుకు గాను ఆయా మండలాల వారీగా నోడల్ అధికారులను నియమించడం జరిగిందని జిల్లా వ్యవసాయ అధికారి వాజిద్ హుస్సేన్ తెలిపారు. రుణమాఫీ కాని రైతులు తమతమ మండల నోడల్ అధికారిని కలిసి ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు తగు వివరాలతో దరఖాస్తులు అందజేయవచ్చని సూచించారు. ఆర్మూర్ మండల రైతులు నోడల్ అధికారి ఏ.హరికృష్ణ (సెల్:7288894577)కు ఆర్మూర్ ఏ.డీ.ఏ కార్యాలయంలో దరఖాస్తులు అందించవచ్చని తెలిపారు. ఆలూర్ మండల రైతులు జి.రాంబాబు (సెల్ : 9848572419 ) ఆలూర్ రైతు వేదికలో, మాక్లూర్ మండల రైతులు పి.పద్మకు (సెల్:7288894578) మాక్లూర్ రైతు వేదికలో, నందిపేట మండల రైతులు పి.జ్యోత్స్న (సెల్:7288894579)కు నందిపేట మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో, డొంకేశ్వర్ మండల రైతులు ప్రశాంత్ (సెల్:9866472677)కు డొంకేశ్వర్ రైతు వేదికలో, బాల్కొండ మండల రైతులు బి.లావణ్య (సెల్:7288894584) కు బాల్కొండ మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో, మెండోరా మండల రైతులు సంధ్యారేఖ (సెల్:8501802379) కు మెండోరా రైతు వేదికలో, ముప్కాల్ మండల రైతులు స్నేహశ్రీ (సెల్:7288894623) కు ముప్కాల్ రైతు వేదికలో, ఏర్గట్ల మండల రైతులు జి.మనీషా (సెల్:8985853429) కు ఏర్గట్ల రైతు వేదికలో, భీంగల్ మండల రైతులు జి.సాయికృష్ణ (సెల్:7288894581) కు భీంగల్ ఏ.డీ.ఏ కార్యాలయంలో, కమ్మరపల్లి మండల రైతులు రమేష్ (సెల్:8978459854) కు కమ్మరపల్లి మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో, మోర్తాడ్ మండల రైతులు హరీష్ (సెల్:7288894582)కు మోర్తాడ్ మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో, వేల్పూర్ మండల రైతులు టి.నర్సయ్య (సెల్:7288894585)కు వేల్పూర్ ఎం.ఏ.ఓ కార్యాలయంలో, బోధన్ మండల రైతులు కె.సంతోష్ (సెల్:7288894588)కు బోధన్ ఏడీఏ ఆఫీసులో, సాలూర మండల రైతులు అపర్ణ (సెల్:9666619500)కు సాలూర రైతు వేదికలో, నవీపేట మండల రైతులు నవీన్ కుమార్ (సెల్:7288894591)కు నవీపేట రైతు వేదికలో, రెంజల్ మండల రైతులు పి.లక్ష్మీకాంత్ రెడ్డి (సెల్:7288894590)కు రెంజల్ రైతు వేదికలో, ఎడపల్లి మండల రైతులు ఆర్.సిద్ధిరామేశ్వర్ (సెల్:7288894589)కు ఎడపల్లి ఎం.ఏ.ఓ కార్యాలయంలో, ధర్పల్లి మండల రైతులు జె.వెంకటేష్ (సెల్:7288894573)కు ధర్పల్లి ఎం.ఏ.ఓ కార్యాలయంలో, ఇందల్వాయి మండల రైతులు శ్రీకాంత్ (సెల్:7288894576)కు ఇందల్వాయి రైతు వేదికలో, సిరికొండ మండల రైతులు కృష్ణారెడ్డి (సెల్:7288894574)కు సిరికొండ రైతు వేదికలో, డిచ్పల్లి మండల రైతులు ఎం.సుధామాధురి (సెల్:7288894571)కు నడిపల్లి రైతు వేదికలో, జక్రాన్పల్లి మండల రైతులు దేవికారాణి (సెల్:7288894572)కు జక్రాన్పల్లి ఎం.ఏ.ఓ కార్యాలయంలో, మోపాల్ మండల రైతులు బి.సౌమ్య (సెల్:7288894552)కు మోపాల్ రైతు వేదికలో, నిజామాబాద్ రూరల్ మండల రైతులు హీరాజాదవ్ (సెల్:7288894570)కు నిజామాబాద్ శ్రద్ధానంద్ గంజ్ లోని రూరల్ ఏ.డీ.ఏ కార్యాలయంలో, నిజామాబాద్ నార్త్, సౌత్ మండలాల రైతులు పి.మహేందర్ (సెల్:7288894569)కు నిజామాబాద్ శ్రద్ధానంద్ గంజ్ లోని అర్బన్ ఏ.డీ.ఏ కార్యాలయంలో, చందూర్ మండల రైతులు సౌజన్య (సెల్:7780348590)కు చందూర్ రైతు వేదికలో, కోటగిరి మండల రైతులు బి.శ్రీనివాస్ రావు (సెల్:7288894595)కు కోటగిరి ఎం.ఏ.ఓ కార్యాలయంలో, పొతంగల్ మండల రైతులు సుప్రియ (సెల్:9701692300)కు పొతంగల్ రైతు వేదికలో, మోస్రా మండల రైతులు సప్తగిరి (సెల్:8523830809)కు మోస్రా రైతు వేదికలో, రుద్రూర్ మండల రైతులు ఎస్.వెంకటేష్ (సెల్:9494261342)కు రుద్రూర్ రైతు వేదికలో, వర్ని మండల రైతులు కె.నాగేశ్వర్ రెడ్డి (సెల్:7288894594)కు సత్యనారాయణపురంలోని రైతు వేదికలో దరఖాస్తులు అందజేయవచ్చని జిల్లా వ్యవసాయ అధికారి వాజిద్ హుస్సేన్ సూచించారు.

## కనుల పండుగగా సూర్యగిరి ఎల్లమ్మ తల్లి బోనాల ఉత్సవాలు



సూర్యగిరి ఎల్లమ్మ తల్లి బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి, బండి సంజయ్



**విజేత విజేత మహేశ్వరం** మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ రవిరాల గ్రామంలోని సూర్యగిరి ఎల్లమ్మ తల్లి బోనాల ఉత్సవాలలో కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్, సూర్యగిరి ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ సూర్యగిరి ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు ఈ తెలంగాణ ప్రజలందరిపై ఉండాలని అన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులందరూ కలిసి కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్,ని, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్,ని, రాష్ట్ర అధికార ప్రతినిధి తుళ్ల వీరేందర్ గౌడ్,ని ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం బోనాల ఘటాల ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అందిన శ్రీరాములుయాదవ్, మాట్లాడుతూ రావిరాల గ్రామ ప్రజలకు సూర్యగిరి ఎల్లమ్మ తల్లి బోనాల శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు మహేశ్వరం నియోజకవర్గం ప్రజలందరిపై ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి , మున్సిపాలిటీ చైర్మన్ కాంటెకర్ మధుమోహన్, మున్సిపాలిటీ కౌన్సిలర్లు శివకుమార్ గౌడ్, బరిగల రాజు గౌడ్, మహేందర్ ముదిరాజ్, బోధ యాదగిరి రెడ్డి, జైరాజ్, జపాల సుధాకర్, రాజమౌని రాజు ముదిరాజ్, శివయ్య గౌడ్, మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి కృష్ణ గౌడ్, కాటం భాస్కర్ గౌడ్, బీజేవైఎం అధ్యక్షులు బరిగల రాకేష్ గౌడ్, కొంతం జంగారెడ్డి, రవి నాయక్, బిజెపి, బీజేవైఎం నాయకులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దుండగులను కఠినంగా శిక్షించాలి

**డాక్టర్ పై దాడిని నిరసిస్తూ కోదాడలో ర్యాలీ**

**కొవ్వొత్తులతో అశ్రునివాళి అర్పించిన మహిళ**

**మండలి అధ్యక్షురాలు నూనె సులోచన**

**అక్షరవిజేత/కోదాడ** కోల్ కాత్తాలో మహిళ డాక్టర్ మేమిత పై దాడికి దిగిన దుండగులను కఠినంగా శిక్షించాలని మహిళ మండలి అధ్యక్షురాలు నూనె సులోచన అన్నారు. కోదాడ పట్టణంలోని రామాలయం నుండి బస్టాండ్ ఎదురుగా గాంధీ విగ్రహం వరకు కొవ్వొత్తులతో మహిళలు పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ ప్రదర్శన చేసి అశ్రునివాళి అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. సంఘటన జరిగి వారం రోజులో అవుతున్న ఇప్పటివరకు దోషుల్ని



గుర్తించి అరెస్టు చేయడం గాని, శిక్షించడం గాని, జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి మానవ మృగాలను, నరుప రాక్షసులను కఠినంగా శిక్షించాలని, ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని అన్నారు. ఇలాంటి సంఘటనలు పునర్వృతం అయితే భవిష్యత్తులో డాక్టర్ చదవడానికి మహిళలు




ఎవరు ముందుకు రారని అన్నారు. ఇలాంటి పునవృతం అవ్వకుండా కేంద్ర ప్రభుత్వాలు కొత్త చట్టాలు ఏర్పరిచి దోషులను ఊరి తీయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మేదర లలిత,మాజీ కౌన్సిలర్ పాలూరి ఈశ్వరి ,రామ్ శెట్టి కృష్ణవేణి ,మాతంగి శైలజ, ఎం దేవి, గురు లక్ష్మి ,ప్రమీల , లక్ష్మి ,శెట్టి శిరీష, రామ్ శెట్టి ప్రమీల ,కోట గురులక్ష్మి, సుంకర సూర్య కళ ,ఖాజాబీ, కళావతి ,సంధ్య, అన్నపూర్ణ, సత్యవతి, తదితరులు పాల్గొన్నారు.

# కవితకు బెయిల్ ఇప్పిస్తోంది కాంగ్రెస్సే

ఆమెకు బెయిల్ ఇవ్వాలని
అభిషేక్ సింఘ్వియే కోర్టులో వాదిస్తున్నారు
ఇదిగో ఆధారం
అందుకే సింఘ్విని తెలంగాణ నుండి
రాజ్యసభ అభ్యర్థిగా పోటీ చేయిస్తున్నారు
ఢిల్లీ కాంగ్రెస్ పెద్దలతో కేసీఆర్ మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకున్నారు
కేసీఆర్ చెప్పినోళ్లకే రాష్ట్రంలో మంత్రి పదవులు,
రాజ్యసభ సీట్లు ఇస్తున్నారు
బీజేపీకి, కవిత బెయిల్ కు సంబంధమే లేదు
సుప్రీంకోర్టును ధిక్కరించేలా కాంగ్రెస్ నేతలు మాట్లాడుతున్నారు
కేంద్ర హెూంశాఖ సహాయ
మంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు



అక్షర విజేత మహేశ్వరంకవితకు బెయిల్ కాంగ్రెస్ ఇప్పిస్తోంది కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం లిక్కర్ కేసులో అరెస్టై జైల్లో ఉన్న కల్వకుంట్ల కవితకు కాంగ్రెస్ పార్టీయే బెయిల్ ఇప్పించేందుకు ప్రయత్నిస్తోందని అన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ ..కాంగ్రెస్ సీనియర్ నేత అభిషేక్ సింఘ్వి యే కవితకు బెయిల్ ఇప్పించేందుకు కోర్టులో వాదనలు విన్పిస్తున్నారని చెప్పారు. అందుకు అనుగుణంగానే అభిషేక్ సింఘ్వీకి తెలంగాణ నుండి కాంగ్రెస్ రాజ్యసభ అభ్యర్థిగా నామినేషన్ వేయించారని తెలిపారు. ఢిల్లీలోని కాంగ్రెస్ పెద్దలతో కేసీఆర్ మ్యాచ్ ఫిక్సింగ్ అయ్యారనడానికి ఇంతకంటే నిదర్శనం ఏం కావాలని ప్రశ్నించారు. కేసీఆర్ చెబితేనే కాంగ్రెస్ పార్టీలో ఎంపీ సీట్లు, ప్రభత్వంలో మంత్రి పదవులిస్తున్నారని తెలిపారు. ఈ విషయం తెలిసి కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కేసీఆర్ ఫాంహౌజ్ కు క్యూ కడుతున్నారని వ్యాఖ్యనించారు.

ఈరోజు మహేశ్వరం నియోజకవర్గంలోని తుక్కుగూడ సమీపంలోని రావిరాల గ్రామంలో నిర్వహించిన సూర్యగిరి ఎల్లమ్మ బోనాల ఉత్సవాల్లో బండి సంజయ్ పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వీరేందర్ గౌడ్, రాష్ట్ర నాయకులు అందెల శ్రీరాములు యాదవ్ తో కలిసి మీడియాతో మాట్లాడారు. ఏమన్నారంటే.రావిరాల సూర్యగిరి ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకోవడం సంతోషంగా ఉంది. అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నా. పదేపదే బీజేపీలో బీఆర్ఎస్ విలీనం చేసుకోబోతున్నారంటూ దుష్ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నేతలు బండారం బయటపడింది. కాంగ్రెస్ నేతలే కేసీఆర్ తో మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీయే లిక్కర్ కేసులో కవితకు బెయిల్ ఇప్పించేందుకు ప్రయత్నిస్తోంది. కాంగ్రెస్ సీనియర్ నేత అభిషేక్ సింఘ్వి కవిత బెయిల్ కోసం కోర్టులో వాదిస్తున్నాడు. ఇదిగో ఆధారం..

అభిషేక్ సింఘ్వి పెద్ద వకీలు. అనుభవజ్ఞుడు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు. ఆయన తెలంగాణ నుండి కాంగ్రెస్ రాజ్యసభ అభ్యర్థి అవుతున్నాడంటే తెలంగాణ ప్రయోజనాల కోసం కోర్టులో, పార్లమెంట్ లో గట్టిగ వాదిస్తడని అనుకున్నా. కానీ తీరా చూస్తే... లిక్కర్ కేసులో అరెస్టై జైల్లో ఉన్న కల్వకుంట్ల కవిత కు బెయిల్ ఇవ్వాలని వాదిస్తున్నడు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మ్యాచ్ ఫిక్సింగ్ అయ్యాయనడానికి ఇంతకంటే నిదర్శనం ఏం కావాలి? దీనిపై కాంగ్రెస్ పార్టీ నేతలు సమాధానం చెప్పాలే...

ఇన్నాళ్ళు కేసీఆర్ కుటుంబ అవినీతిని బట్టబయలు చేస్తాం... జైలుకు పంపిస్తామని బీరాలు పలికిన కాంగ్రెస్ నేతలు ఆ కుటుంబాన్ని ఎందుకు జైలుకు పంపలేదు. ఎందుకంటే కాంగ్రెస్ తో మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకున్నాయి కాబట్టి. అందుకే కాళేశ్వరం, డ్రగ్స్, మియాపూర్ భూములు, ఫోన్ ట్యాపింగ్ కేసులన్నీ అటకెక్కించారు. రెండు పార్టీలు ఒక్కటే. బీఆర్ఎస్ తో బీజేపీ పొత్తు కల్ల. బీఆర్ఎస్ అవినీతి, కుటుంబ పార్టీ. ఆ పార్టీతో పొత్తు ఉండదు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు అవినీతి, కుటుంబ పార్టీలే. కాబట్టి కాంగ్రెస్ లోనే బీఆర్ఎస్ విలీనం తథ్యం. అవినీతి కాంగ్రెస్ పార్టీని ఎదుర్కొనే పార్టీ బీజేపీ మాత్రమే. అయితే బీజేపీని దెబ్బతీసేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి పనిచేస్తున్నయి. మేం 6 గ్యారంటీలు, రుణమాఫీపై నిలదీస్తుంటే... కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రాజీవ్ గాంధీ విగ్రహం పేరుతో లొల్లి చేస్తూ చర్చను పక్కదారి పట్టిస్తున్నయి. ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. తగిన గుణ పాఠం చెబుతారు.బీజేపీయే కవితకు బెయిల్ ఇప్పిస్తోందని చెప్పడం దుర్మార్గం. బెయిల్ కు, బీజేపీకి ఏం సంబంధం? కాంగ్రెస్ మాదిరిగా కోర్టులో కవిత బెయిల్ కోసం వాదిస్తున్నమా? బెయిల్ ఇచ్చేది కోర్టులు. సుప్రీంకోర్టును ధిక్కరించేలా కాంగ్రెస్ నేతలు మాట్లాడుతున్నారు. ఇది ఏ మాత్రం సరికాదని హెచ్చరిస్తున్నా.. బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడులపై కేంద్రం ఇప్పటికే స్పందించింది. నేను కోరేదోక్కటే హిందూ సమాజం జాగ్రుతం కావాలి. జరుగుతున్న పరిణామాలపై అప్రమత్తంగా ఉండాలి. హిందూ సమాజమంతా సంఘటితం కావాలి.

# పూర్తిస్థాయిలో రైతు రుణమాఫీ చేయాలనీ డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ నేతల రాస్తారోకో

అక్షర విజేత: చిగురుమామిడికాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి రైతన్నల జీవితాలతో చెలగాటం ఆడుతుందని రైతన్నలు వాపోతున్నారు.వరంగల్ రైతు డిక్లరేషన్ లో రేవంత్ రెడ్డి ఏక కాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చి ఇప్పుడు అధికారంలోకి వచ్చాక మాట తప్పుతున్నాడనీ మంగళవారం రోజు చిగురుమామిడి మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షులు మామిడి అంజయ్య లు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేబినెట్ లో రైతు రుణమాఫీ చేస్తా అని ప్రకటన చేసి కేవలం పదిహేడు వేల కోట్లు మాత్రమే విడుదల చేయడం సరికాదన్నారు. ఎస్ఎల్ బీసీ లెక్కల ప్రకారం నలభై ఆరు వేల కోట్ల అయితే వీళ్ల కేవలం పదిహేడు వేల కోట్లు పెట్టడం సరికాదని, వెంటనే నలభై అరువేల కోట్లు విడుదల చేసి రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో చేయాలని డిమాండ్ చేసారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున నిరసన చేపడుతాం అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు జంగా రమణారెడ్డి, రైతు సమన్వయ సమితి జిల్లా మాజీ మెంబెర్ సాంబారి కొమురయ్య, రైతు సమన్వయ సమితి మాజీ మండల అధ్యక్షులు పెనుకుల తిరుపతి, బిఆర్ ఎస్ మండల కార్యదర్శి మంకు శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ మాజీ అధ్యక్షులు రామోజు కృష్ణమాచారి,బీసీ సెల్ అధ్యక్షులు అనుమాండ్ల సత్యనారాయణ, మైనారిటీ సెల్ అధ్యక్షులు సర్వర్ పాషా,మండల నాయకులు దుడ్డెల లక్ష్మీనారాయణ,మాజీ సర్పంచ్లు బెజ్జంకి లక్ష్మణ్, జక్కుల రవీందర్, వెంకట నర్సింహా రెడ్డి, సన్నీళ్ల వెంకటేష్, కానుగంటి భూమ్రెడ్డి, ఎంపిటిసి ల ఫోరమ్ మండల మాజీ అధ్యక్షులు మిట్టపల్లి మల్లేశం,కో ఆప్షన్ సభ్యులు మాగ్బుల్ షషా,అన్ని గ్రామాల అధ్యక్షులు,మీడియా ఇంచార్జి బొట్ల రవీందర్ ఇతర నాయకులు పాల్గొన్నారు.




# దేశం కోసం ప్రాణాన్ని త్యాగం చేసిన గోప్ప నాయకుడు రాజీవ్

మహిళా సాధికారత కోసం రాజీవ్ గాంధీ కృషి
మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి



జగిత్యాల,దేశం కోసం ప్రాణాన్ని త్యాగం చేసిన గోప్ప నాయకుడు రాజీవ్ గాంధీ అని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటు పడాలని జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి -లక్ష్మణ్ అన్నారు..దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ మహిళా సాధికారత కోసం కృషి చేశారని జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు.మంగళవారం మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 79వ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఇందిరా గాంధీ భవన్ లో జయంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు..ఈ సందర్భంగా పలువురు నాయకులు ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళలర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు.ఈ ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి -లక్ష్మణ్ హాజరై మాట్లాడుతూ దేశం డిజిటల్ రంగంలో నేడు ముందుకు పోతుందంటే ఆనాడు రాజీవ్ గాంధీ కమ్యూనికేషన్ రంగాన్ని పరిచయం చేసి అభివృద్ధి చేయడమే కారణమన్నారు..దేశాన్ని ముందుకు తీసుకెళ్లడం కోసం వాణిజ్య వ్యాపార రంగాలలో అభివృద్ధి చేసి ప్రజలందరికీ అందుబాటులోకి తీసుకొచ్చారని తెలిపారు.భారతదేశానికి ప్రధానిగా ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చి, బడుగు బలహీన వర్గాలకు రాజీవ్ పెద్ద పీట వేయడం జరిగిందన్నారు. కంప్యూటర్లు,సెల్ ఫోన్లు, టెలికాం,ఐటీ రంగాల్లో భారతదేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన నేత,దేశం కోసం ప్రాణాన్ని త్యాగం చేసిన గోప్ప నాయకుడు రాజీవ్ అని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటు పడాలన్నారు.మన దేశంలోని మహిళల బలోపేతానికి ఆయన ఎల్లవేళలా కృషి చేశారని, పంచాయతీలు, మున్సిపల్ కార్పొరేషన్లలో మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలని ఆయన కృషి చేశారని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం , దేశాయి, పీసీసీ నాయకులు బండ శంకర్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొత్త మోహన్ ,రాష్ట్ర మహిళా కాంగ్రెస్ కార్యదర్శి, మాజీ సర్పంచి తాటిపర్తి శోభారాణి,పిప్పరి అనిత , కౌన్సిలర్లు దుర్గయ్య, కాంగ్రెస్ నాయకులు బొల్లి శేఖర్, ద్యావర శ్రీనివాస్, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

# చిన్నారికి మంత్రి సీతక్క ఆర్థికసాయం

ముధోల్ నిర్మల్ జిల్లా: తానూర్ మండలం బేల్తోరోడ గ్రామంలో సోమవారం జరిగిన తల్లి అంత్యక్రియల సహాయం కోసం దుప్పటి పరిచి సాయం అడిగిన చిన్నారిని వీడియో కాల్ ద్వారా పరామర్శించిన మంత్రి సీతక్క ప్రస్తుతం 50 వేల ఆర్థిక సాయం అందించారు. అన్ని రకాలుగా ఆదుకుంటామని అన్నారు.

# మేడ్చల్ లో పలు ప్రాంతాలు జలమయం

మేడ్చల్ మేడ్చల్ పట్టణంలో సోమవారం రాత్రి, మంగళవారం తెల్లవారుజామున భారీ వర్షం దంచి కొట్టింది. దీంతో పట్టణంలోని అనేక ప్రాంతాలు జలదిగ్బంధంలోకి వెళ్లాయి. దీంతో రోడ్డు పై నీటి గుంటలు ఏర్పడి వాహనా దారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.ఈ క్రమంలో స్కూలుకి వెళ్లే విద్యార్థులు తల్లిదండ్రులు ఉద్యోగస్తులు భారీ వర్షం ఇబ్బందులకు గురయ్యారు. దీంతో ప్రజలు అవసరమైతే తప్ప ఇంటి నుంచి బయటకు రావొద్దని అధికారులు కోరుతున్నారు.

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

## టీటీడీ లో ఫైల్స్ దగ్ధం?

## సమగ్ర విచారణకు డిమాండ్

**తిరుపతి**ఏపీలో టీటీడీ పరిపాలన భవనంలో జరిగిన ఫైల్స్ దగ్ధం ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారింది. తిరుమల తిరుపతి దేవస్థానంలో జరిగిన ఈ ఘటన పై కూటమి అధికారులు మండిపడుతున్నారు. ఈ ఘటనపై కూటమి మంత్రులు విచారణ జరిపించాలని, నిందితులు ఎవరైనా వదిలేది లేదని అంటున్నారు. ఈ క్రమంలో తాజాగా ఫైల్స్ దగ్ధం ఘటనలపై తిరుపతి జనసేన నేత కిరణ్ రాయల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. చేసిన తప్పుల నుంచి తప్పించుకునేందుకే ఫైల్స్ దగ్ధం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. ఈ ఘటనపై విజిలెన్స్ విచారణలో నిజాలు బయటకు వస్తాయనే ఫైల్స్ దగ్ధం చేశారని ఆరోపిస్తున్నారు. టీటీడీలో భారీ ఎత్తున అవినీతి జరిగిందన్నారు. కొందరు అధికారుల ఒత్తిడితోనే ఫైల్స్ దగ్ధం, శ్రీవాణి ట్రస్ట్ ఫైల్స్ దగ్ధం చేశారని విమర్శలు గుప్పించారు.

## తిరుమలలో ఆగస్టు 27న గోకులాష్టమి ఆస్థానం, 28న ఉట్లోత్సవం

**తిరుమల,**తిరుమల వేంకటేశ్వరస్వామివారిని సాక్షాత్తు ద్వాపరయుగపురుషుడైన శ్రీకృష్ణునిగా స్మరించుకుని ఆగస్టు 27వ తేదీన శ్రీకృష్ణజన్మాష్టమి సందర్భంగా తిరుమల శ్రీవారి ఆలయంలో గోకులాష్టమి ఆస్థానం నిర్వహించనున్నారు. శ్రీవారి ఆలయంలోని బంగారు వాకిలి ముఖ మండపంలో రాత్రి 8 నుండి 10 గంటల వరకు గోకులాష్టమి ఆస్థానం నిర్వహిస్తారు. ఈ సందర్భంగా బంగారు సర్వభూపాల వాహనంపై శ్రీకృష్ణస్వామివారిని వేంచేపు చేసి నివేదనలు సమర్పిస్తారు. శ్రీ ఉగ్రశ్రీనివాసమూర్తికి, శ్రీదేవి, భూదేవి అమ్మవార్లకు, శ్రీకృష్ణస్వామివారికి ఏకాంత తిరుమంజనం నిర్వహిస్తారు. అనంతరం ద్వాదశారాధనం చేపడతారు. ఆగస్టు 28న తిరుమలలో ఉట్లోత్సవాన్ని వైభవంగా నిర్వహిస్తారు. సాయంత్రం 4 గంటలకు ఈ ఉత్సవాన్ని తిలకించడానికి శ్రీ మలయప్పస్వామివారు బంగారు తిరుచ్చిపై, శ్రీకృష్ణస్వామివారు మరో తిరుచ్చిపై తిరుమాడ వీధులలో విహరిస్తారు. యువకులు ఎంతో ఉత్సాహంతో ఉట్లను కొడుతూ స్వామివార్లకు ఆనందాన్ని చేకూర్చుతారు. ఈ ఉత్సవాన్ని పురస్కరించుకొని ఆగస్టు 28న శ్రీవారి ఆలయంలో నిర్వహించే ఆర్జిసేవలైన ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టిటిడి రద్దు చేసింది.

## భూకంపం.. కదిలిన భూమి

**జమ్మూ**జమ్మూకశ్మీర్ లోని బారాముల్లాలో భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేల్పై భూకంపతీవ్రత 4.9గా నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. ఒక్కసారిగా భూమి కంపించడంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ఆ ప్రాంతంలో భూమి కంపించిన వీడియోలు సీసీకెమెరాల్లో రికార్డయ్యాయి.

## రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించాలి

**హైదరాబాద్**ఉద్యోగ నియామక పోటీ పరీక్షల్లో అధికారులు రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించడం లేదు.. పాటించేలా అధికారులను ఆదేశించాలనిఎమ్మార్పీఎస్ నాయకుడు మందకృష్ణ మాదిగ ఈరోజు ఉదయం ప్రజాభవన్ లో పోటీ పరీక్షల అభ్యర్థులతో కలిసి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కలిసి విజ్ఞప్తి చేశారు..మందకృష్ణ విజ్ఞప్తిని పరిశీలించిన డిప్యూటీ సీఎం సంబంధిత అధికారులతో మాట్లాడి రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించేలా కృషిచేస్తానని హామీ ఇచ్చారు.

## మేఘా పై సిఎం రేవంత్ కు ప్రత్యేక ఔదార్యం

**హైదరాబాద్**మెఘా ఇంజనీరింగ్ సంస్థ పైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక ఔదార్యం చూపుతున్నారని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. సుంకిశాల ప్రమాదానికి కారణమైన మెఘా ఇంజనీరింగ్ కంపెనీని బ్లాక్ లిస్ట్ చేయమని, ప్రమాదం పైన న్యాయ విచారణ చేయాలని ప్రధాన ప్రతిపక్షంగా డిమాండ్ చేసినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. సుంకిశాల ప్రమాదానికి కారణమైన మెఘా ఇంజనీరింగ్ కంపెనీపై చర్యలు తీసుకోవాల్సింది పోయి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 4350 కోట్ల కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును అప్పజెప్పనున్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇదే మెఘా ఇంజనీరింగ్ కంపెనీని తెలంగాణ సంపద దోచుకు వెళుతున్న ఈస్ట్ ఇండియా కంపెనీగా అభివర్ణించిన రేవంత్ రెడ్డి ఈరోజు మేఘ సంస్థ పైన ఎందుకింత ఔదార్యం ప్రేమ చూపిస్తున్నారో ప్రజలకు తెలిపాలని అన్నారు. మెఘా ఇంజనీరింగ్ రేవంత్ రెడ్డి ప్రత్యేక ఆసక్తి పైన ఆంతర్యం ఏంటో ప్రజలకు తెలియజేయాలని అన్నారు.

# నియోజవర్గంలో పర్యటించిన మంత్రి పొంగులేటి



అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేసిన.రెవెన్యూ హౌసింగ్ సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి.



**అక్షర విజేత అశ్వారావుపేట** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం ములకలపల్లి అశ్వారావుపేట మండలంలోని మంగపేట గ్రామంలో కోటి 56 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనాన్ని. అశ్వారావుపేట మండలం నారాయణపురం. వినాయకపురం. గ్రామపంచాయతీ కార్యాలయాలను ప్రారంభించిన. రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘునాథరెడ్డి,అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ మరియు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తో కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా మంత్రి.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో మొక్కను నాటారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని అన్ని గదులను మంత్రి పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి పంచాయతీరాజ్ అధికారులతో ఇంకా చేయవలసిన భవన నిర్మాణ పనులు త్వరితగతిగా పూర్తి చేయాలని ఆదేశించారు.జిల్లా వైద్యశాఖ అధికారితో మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కావలసిన పరికరాలు మందులు సిబ్బంది తదితర అవసరాలకు సంబంధించి నివేదికలు కలెక్టర్ కు అందజేయాలని ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్యులతో మాట్లాడుతూ వైద్యులు దేవుడితో సమానం అని, ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్యం అందించాలని, పల్లె ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో ఉండాలనే ఆశయంతో పక్కా భవనాలు నిర్మించడంతో పాటూ వైద్య సిబ్బంది, మందుల కొరత లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి అన్నారు. వైద్యులు, సిబ్బంది తమ విధులను సక్రమంగా నిర్వర్తించి ప్రజలకు సేవలందించాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అన్ని సౌకర్యాలు కల్పించి అభివృద్ధి పరచాలని అధికారులను ఆదేశించారు. త్వరలోనే మళ్లీ పరిశీలనకు వస్తానని మంత్రి తెలిపారు.అశ్వారావుపేట మండలంలోని సున్నం బట్టి ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ విద్యార్థులతో మాట్లాడి మంచి సదుపాయాలు అంత ఉన్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అశ్వరావుపేట పట్టణంలో శ్రీ శ్రీ కళ్యాణ వేదిక లో ఏర్పాటుచేసిన నియోజకవర్గస్థాయి అధికారుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ. అన్ని శాఖల అధికారులపై అసహనం వ్యక్తం చేశారు మీ పనితీరు మార్చుకోకపోతే మీకే ఇబ్బందులు కలుగుతాయని. ఇంతకుముందు లాగా చేస్తే ఇప్పుడు కుదరదు అని ఎవర్ని ఉపేక్షించేది లేదని అన్నారు,ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వ విజయ్బాబు. అశ్వారావుపేట మండల నాయకులు జూపల్లి రమేష్, నండ్రు రమేష్. జూపల్లి ప్రమోద్. పణి నవీన్.మి%శీ%డా హరి. పి కృష్ణకుమారి.కొత్తగూడెం ఆర్డీవో మధు,జిల్లా వైద్య శాఖ అధికారి భాస్కర్ నాయక్, పంచాయతీరాజ్ శాఖ ఈఈ శ్రీనివాస్, ఆర్ అండ్ బి ఈ ఈ వెంకటేశ్వరరావు. మరియు వైద్యశాఖ అధికారులు, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు రుణ మాఫీ కాకపోతే దరఖాస్తు ఇవ్వండి

### బరాబర్ రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టి తీరుతాం

### మంత్రి పొన్నం

**హుస్నాబాద్**హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు., ప్రతిపక్షాలు రైతాంగాన్ని తప్పుదోవ పట్టిస్తున్నాయి. రాష్ట్రంలో రైతాంగం ఆందోళన చెందవద్దు. రైతు రుణమాఫీ అందరికీ చేస్తాం.. ఎవరికైనా రుణమాఫీ కాకపోతే మండల కార్యాలయాల్లో వ్యవసాయ అధికారులను కలిసి అప్లికేషన్ ఇవ్వండి. 2018 డిసెంబర్ 12 కంటే ముందు 2023 డిసెంబర్ 9 తరువాత లోన్ తీసుకున్న వారివి రుణ మాఫీ కాదు. హుస్నాబాద్ సింగిల్ విండో 4000 మంది సభ్యులు ఉంటే 900 మంది మాత్రమే అప్పు తీసుకున్నారు.. 70 శాతం కి పైగా అక్కడి వారికి మాఫీ అయింది. 2 లక్షల పైన రైతు రుణమాఫీ ఉన్న వారికి కొంతమందికి కాలేదు.. వారి దగ్గర పిర్యాదులు తీసుకొని రుణమాఫీ అవుతుంది. బిఆర్ఎస్ హయంలో లక్ష రూపాయల రైతు రుణమాఫీ విడతల వారిగా చేయడానికి 5 సంవత్సరాలు పట్టింది అది తెలంగాణ రైతాంగం మొత్తానికి తెలుసు. మేము ఒకే దశలో రైతు రుణమాఫీ పూర్తి చేశామని అన్నారు.



హుస్నాబాద్ నియోజకవర్గంలో మొదటి దశలో లక్ష రూపాయల రుణమాఫీ వరకు 18,260 మంది రైతులకు రుణమాఫీ జరిగింది. మొదటి దశలో 96 కోట్ల 26 లక్షలు విడుదలయ్యాయి.

రెండవ దశ లో లక్ష 50 వేల వరకు రుణమాఫీ ఉన్న వారికి 9436 మంది రైతులకు 87.36 కోట్లు విడుదల అయ్యాయి. మూడవ దశలో 2 లక్షల లోపు రైతు రుణమాఫీ ఉన్న వారికి 7136 మంది రైతులకు 87.06 కోట్లు విడుదల అయ్యాయి. ఒక హుస్నాబాద్ నియోజకవర్గంలోనే 34,882 మంది రైతులకు 269.6 కోట్లు రుణమాఫీ పూర్తి అయింది. నియోజకవర్గంలో 70 శాతం మంది రైతులు లోన్ తీసుకున్నారు. ఇందులో రైతు రుణమాఫీ పూర్తి కానీ వారు 2018 డిసెంబర్ 12 కి ముందు ,2023 డిసెంబర్ 9 తరువాత లోన్ తీసుకున్న వారు ఉన్నారు. 2005 -06 లో దేశం మొత్తం ప్రతి రైతుకు లక్ష రూపాయల రుణమాఫీ మా ప్రభుత్వమే చేసింది. ఇప్పుడు చరిత్రలో దేశంలో ఎక్కడా లేని విధంగా 2 లక్షల రైతు రుణమాఫీ చేసిన చరిత్ర తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ది. బీఆరెకస్ 10 ఏళ్లలో లక్ష రూపాయల రుణమాఫీ ఎన్ని విడతల్లో చేశారు ..ఎంత మంది కి ఇచ్చారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం రైతులకు ఏం చేసిందనేది రైతులందరికీ తెలుసు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ 2 లక్షల వరకు రైతు రుణమాఫీ చేశాం. రైతులు బీజేపీ , బి ఆర్ఎస్ చట్రంలో పడద్దు. మాటమీద నిలబడే ప్రభుత్వం మాది ఒకేసారి రుణమాఫీ చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నం. ప్రతిపక్షాలు లోన్లు మాఫీ కాలేదని అబద్ధాలు ఆడుతున్నారు. కేటీఆర్ నిన్న సిరిసిల్ల మాట్లాడుతూ పాప4న్న విగ్రహం పెట్టాలి అంటున్నారు.. యేస్ మేము పాపన్న విగ్రహం పెడతాం . 10 ఏళ్లు మీరు అధికారంలో ఉండి పాపప్న విగ్రహం ఎందుకు పెట్టలేదు . 200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కే గ్యాస్ అందిస్తున్నాం..ఎవరికైనా రాకపోతే మండల కార్యాలయాల్లో కరెక్షన్ చేసుకోవాలి. త్వరలోనే రేషన్ కార్డులు,ఆరోగ్య శ్రీ కార్డులు ,ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం. ఆర్టీసి చరిత్రలోనే గతంలో ఎప్పుడూ లేని విధంగా నిన్న ఒకరోజే 64 లక్షల మంది ప్రయాణం చేశారు..

టికెట్ ద్వారా 15 కోట్ల ఆదాయం వచ్చింది.. ఆర్టీసి సిబ్బందికి ధన్యవాదాలు ,అభినందనలు..ఆర్టీసి నష్టాల నుండి క్రమంగా గట్టెక్కుతున్నం. ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఇస్తుంటే మహిళలను అవమాన పరిచే విధంగా మాట్లాడుతున్నారు. ఆర్టీసి లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఇవ్వడం ప్రతిపక్షాలకు ఇష్టం లేదు.. ఓ వైపు ఆటో కార్మికులను రెచ్చగొడుతున్నారు. గతంలో కేపి కాలనిలో దళితులకు ఉచిత విద్యుత్ ఇస్తుంటే మీటర్లు లా. మా ప్రభుత్వం 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. 10 ఏళ్లు అధికారంలో ఉండి బీజేపీ ఈ రాష్ట్రానికి దేశానికి ఏం చేసిందో చెప్పాలని అన్నారు.

కెసిఆర్ ట్యూనింగ్ ,కిషన్ రెడ్డి మ్యూజిక్ ఇద్దరు కలిసి కాంగ్రెస్ నీ విమర్శిస్తే మీకు మీరే అవమానపర్చుకున్నట్లె. ఇద్దరు కలిసి వచ్చిన పార్లమెంటు ఎన్నికల్లో 8 దాటలేదు. రాష్ట్రంలో అన్ని గ్రామాల్లో మా ప్రభుత్వాన్ని ప్రశంసిస్తున్నారు. రాబోయే కాలంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అన్ని అమలు చేస్తాం. సెక్రటేరియట్ ముందు రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టీ తీరుతాం. రాజీవ్ గాంధీ విగ్రహాన్ని టచ్ చేసే ధైర్యం ఉందా. సెక్రటేరియట్ ముందు ఎవరి విగ్రహం తొలగించలేదు .ఎవరిని ఇబ్బంది పెట్టలేదు.. కేటీఆర్ ఆయన విగ్రహం పెట్టుకోవాలనుకున్నారో ఏమో. దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన వ్యక్తి రాజీవ్ గాంధీ. కేటీఆర్ ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలి. సాంకేతిక టెక్నాలజీ విప్లవాన్ని తెచ్చిన వ్యక్తి రాజీవ్ గాంధీ. త్వరలోనే అట్టహాసంగా సెక్రటేరియట్ ముందు రాజీవ్ గాంధీ విగ్రహం పెడతాం. సోనియా గాంధీ రాలేకపోవడం వల్లే ఈరోజు రాజీవ్ గాంధీ విగ్రహం ప్రారంభం కాలేదు. హైదరాబాద్ ఇంచార్జి మంత్రిగా సెక్రటేరియట్ ముందు రాజీవ్ గాంధీ విగ్రహ పనులు పరిశిలించా. బరాబర్ సెక్రటేరియట్ ముందు రాజీవ్ గాంధీ విగ్రహం పెడతామని అన్నారు.

Printed, published and owned by B.ANILKUMAR,H.NO 2-6 , tharigoppula, jangaon dist ; pin : 506224 , Telangana state, published at DAIWIK PUBLICATIONS PVT.LTD.Printed at SNEHITHA PRINTERS ,HNO :2-6 , tharigoppula ,jangan Dist .Pin 506224 , Telangana state .
Editor B.ANILKUMAR ,RNI NUMBER TELTEL/2021/81079 ,Cell :7702866885 , vijethatelugudaily@gmail.com